

• ఎడపల్లిలో ధాన్యం రాశులు ఇలా..

• ఎగ్లాస్‌పూర్ వద్ద రోడ్లపైనే ధాన్యం నిల్వలు

ఎటు చూసినా.. ధాన్యం నిల్వలే

- జిల్లాలో కల్లాలు లేక రోడ్ల వెంట ధాన్యాన్ని ఆరబోస్తున్న రైతులు
- అకాల వర్షాలతో కుప్పలు పోసేందుకు ఇబ్బందులు పడుతున్న రైతాంగం
- కొనుగోలు కేంద్రాలను ఎక్కువగా ఏర్పాటు చేయాలని డిమాండ్

నిజామాబాద్, ఏప్రిల్ 3 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): జిల్లాలో ఎటు చూసినా ధాన్యం నిల్వలే కనిపిస్తున్నాయి. కల్లాలు తక్కువగా ఉండటంతో రైతులు రోడ్లను ఆశ్రయిస్తున్నారు. కోసిన ధాన్యాన్ని రోడ్ల వెంట ఆరబోస్తున్నారు. ఈ సీజన్‌లో కొనుగోళ్ల ఊపందుకోకపోవడంతో రైతులు ధాన్యాన్ని రోడ్లు, కల్లాల వద్దనే నిలువ ఉంచుతున్నారు. కొనుగోళ్ల కోసం ఎదురు చూస్తున్నారు. జిల్లాలో సరిపడా కల్లాలు లేకపోవడం వల్ల రోడ్లపైన ధాన్యం ఆరబోయడంతో వచ్చిపోయేవారు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. భారీ వాహనాలు వెళ్లే సమయంలో సమస్యలు వస్తున్నాయి. కల్లాలలో ధాన్యాన్ని ఆరబోయాలని కోరుతున్నా సరైన ప్రదేశాలు లేకపోవడంతో రైతులు తప్పని సరి పరిస్థితుల్లో రోడ్లపైనే ధాన్యాన్ని ఆరబోస్తున్నారు. అకాల వర్షాలు రైతులను బయపెడుతుండటంతో నిత్యం ఆరబోయడంతో పాటు కుప్పలుగా పోసి కాపాడుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఒకేసారి వరి కోతలు మొదలు కావడంతో జిల్లాలోని అన్ని ప్రాంతాల్లో ధాన్యం కుప్పలు రాశులుగా పోశారు. మహిళా సంఘాలతో పాటు సహకార సంఘాల ద్వారా కొనుగోలు మొదలు పెట్టిన పూర్తిస్థాయిలో ప్రారంభం కాకపోవడం వల్ల రైతులు ఇబ్బందులు పడుతున్నారు. ధాన్యం కేంద్రాలను పెంచి త్వరగా కొనుగోలు చేయాలని కోరుతున్నారు.

25 రోజులుగా వరి కోతలు

జిల్లాలో వరి కోతలు ఊపందుకున్నాయి. గడిచిన 25 రోజులుగా రైతులు వరి పంటను కోస్తున్నారు. అకాల వర్షాలు, మబ్బులు బయపెడుతుండటంతో రైతులు పోటీపడి వరి కోతలను చేస్తున్నారు. కొంత మంది రైతులు వర్షాలకు బయపడి వ్యాపారులకు అమ్మకాలు చేస్తుండగా మరికొంత మంది రైతులు కొనుగోలు కేంద్రాల కోసం ఎదురు చూస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా వరి కోతలు మొదలు కావడంతో ఏ గ్రామ పరిధిలో చూసినా ధాన్యం రాసులే కనిపిస్తున్నాయి. రోడ్లు, కల్లాలు, ఇంటిలో ఉన్న ఖాళీ ప్రదేశాలను వదిలిపెట్టకుండా ధాన్యాన్ని ఆరబోస్తున్నారు.

4లక్షల 19వేల ఎకరాల్లో సాగు

జిల్లా వ్యాప్తంగా 4లక్షల 19వేల ఎకరాల్లో సాగు చేయగా 11.80 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడి వస్తుందని అధికారులు అంచనా వేశారు. జిల్లా వ్యాప్తంగా వరి కోతలు మొదలు కావడం కొనుగోలు కేంద్రాలు పూర్తిస్థాయిలో ఏర్పాటు కాకపోవడంతో రైతులు రహదారుల వెంట ఎక్కువ మొత్తంలో ఆరబోస్తున్నారు. గ్రామ, మండల, జిల్లా రహదారులతో పాటు జాతీయ రహదారుల వెంట ధాన్యాన్ని పోయడం వల్ల వచ్చిపోయే వాహనాలకు కూడా ఇబ్బందులు ఎదురవుతున్నాయి. జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాల పరిధిలో వరిసాగు చేయడం వల్ల ధాన్యం ఎక్కువగా వస్తుంది. గతంలో ఉపాధి హామీ కింద కల్లాలు కట్టుకునేందుకు అవకాశం ఇచ్చిన తర్వాత రద్దు చేయడంతో గ్రామాల్లో ఆరబోసేందుకు సరైన స్థలాలు లేవు. ఉన్నచోట కొద్దిమందికే అవకాశం ఉండటంతో ఎక్కువ మంది రోడ్లను ఆశ్రయిస్తున్నారు. కొంత మంది రైతులు పొలాలలోనే ధాన్యాన్ని ఆరబోస్తున్నారు. మండల స్థాయి అధికారులు రైతులకు రోడ్లపై పోయవద్దని అవగాహన కల్పిస్తున్నా స్థలాలు లేకపోవడంతో ఒకవైపు రోడ్డును మొత్తం ఆశ్రయిస్తూ ధాన్యాన్ని ఆర పోస్తున్నారు. దీంతో జిల్లా వ్యాప్తంగా ధాన్యం రాశులు పెరిగిపోతున్నాయి. రోడ్లతో పాటు కల్లాల వద్ద ఎక్కువగా ధాన్యాన్ని నిలువ ఉంచుతున్నారు. కొనుగోలు కేంద్రాల కోసం రైతులు ఎదురు చూస్తున్నారు. కొంత మంది రైతులు పచ్చి ధాన్యాన్ని అమ్ముకుంటున్నా ఎక్కువ మంది రైతులు బోనస్ కోసం కొనుగోలు కేంద్రాల్లోనే అమ్మేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. కేంద్రాల ఏర్పాటు అయ్యేంతవరకు నిలువ ఉంచేందుకు తిప్పలు పడుతున్నారు. అకాలంగా వర్షాలు పడటం మబ్బులు పడుతుండటంతో ప్రతీరోజు ఆరబోయడం, కుప్పను ఊడ్చేందుకు తిప్పలు పడుతున్నారు. తడవకుండా ఉండేందుకు ప్రతీరోజు కుప్పలు పోసి టార్పాలిన్‌లు కప్పుతూ ధాన్యాన్ని నిలువ ఉంచుతున్నారు. ధాన్యం ఎక్కువ మొత్తంలో రావడం అమ్మకానికి ఉండటం వల్ల త్వరగా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని రైతులు కోరుతున్నారు.

ఇప్పటి వరకు 60 కేంద్రాల ఏర్పాటు

జిల్లా వ్యాప్తంగా ఇప్పటి వరకు కేవలం 60 కేంద్రాల వరకే ఏర్పాటు చేశారు. ఈ కేంద్రాలకు కూడా తక్కువ మొత్తంలోనే ధాన్యాన్ని కొనుగోలు చేశారు. జిల్లాలోని అన్ని మండలాల పరిధిలో సహకార సంఘాలతో పాటు మహిళా గ్రూపుల ద్వారా ఈ దఫా కొనుగోలు చేయాలని నిర్ణయం తీసుకున్నారు. ఇప్పటి వరకు మాత్రం పెద్ద ఎత్తున కేంద్రాలను ఏర్పాటు చేయలేదు. జిల్లా కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు ధాన్యం కొనుగోళ్లను పరిశీలించడంతో పాటు రైతులు రోడ్ల వెంట కాకుండా కల్లాల వద్ద ఆరబోసుకునే విధంగా చూడాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. అవసరమైన మేరకు కల్లాలను గ్రామాల పరిధిలో గుర్తించి అక్కడ ధాన్యం నిలువ ఉంచుకునే విధంగా చూడాలని కోరారు. మబ్బులు, అకాల వర్షాలు పడుతున్న సమయంలో అధికారులు ఎక్కువ మొత్తంలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తే రైతులకు మేలు జరిగే అవకాశం ఉంది.



• నవీపేటలో కుప్పలుగా పోసిన ధాన్యం



జాకోరలో ధాన్యం కొనుగోళ్లను పరిశీలిస్తున్న కలెక్టర్

కొనుగోలు కేంద్రాల్లో సదుపాయాలు కల్పించాలి

- రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలి
- కలెక్టర్ రాజీవ్ గాంధీ హన్మంతు

వర్ని, ఏప్రిల్ 3 (ఆంధ్రజ్యోతి): ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా మౌలిక సదుపాయాలు కల్పించాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హన్మంతు అధికారులకు సూచించారు. గురువారం మండలంలోని జాకోరా, జలాల్‌పూర్ గ్రామాల్లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్‌తో కలిసి పరిశీలించారు. రైతుల నుంచి ధాన్యం సేకరిస్తున్న ప్రక్రియను పరిశీలించారు. రైతులు ఎవరైనా ప్రైవేట్ వ్యాపారులకు ధాన్యం విక్రయిస్తున్నారా అని కలెక్టర్ ఆరాతీశారు. అకాల వర్షాలకు ధాన్యం తడిసిపోకుండా సరిపడా టార్పాలిన్లను అందుబాటులో ఉంచాలని అన్ని కేంద్రాలకు అవసరమైన మేర తూకం యంత్రాలను సమకూర్చాలని, గన్నీ బ్యాగుల కొరత తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కాగా, రోడ్లపై పెద్ద ఎత్తున ధాన్యం ఆరబెట్టడాన్ని గమనించిన కలెక్టర్, అధికారులకు ప్రత్యేక సూచనలు చేశారు. రోడ్లపై పెద్ద ఎత్తున ధాన్యం ఆరబెట్టడాన్ని గమనించిన కలెక్టర్, అధికారులకు ప్రత్యేక సూచనలు చేశారు. రోడ్లపై ధాన్యం ఆరబెట్టడం, కుప్పలుగా చేసి నిల్వ ఉంచడం వల్ల ప్రమాదాలు జరిగేందుకు ఆస్కారం ఉంటుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ఖాళీ స్థలాలు, మైదాన ప్రాంతాలలో ధాన్యం ఆరబెట్టుకునేలా రైతులకు అవగాహన కల్పించాలని అన్నారు. కలెక్టర్ వెంట డీఆర్‌డీవో సాయాగౌడ్, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి అరవింద్ రెడ్డి, సివిల్ సప్లయిస్ డీఎం శ్రీకాంత్ రెడ్డి, డీసీవో శ్రీనివాస్ తదితరులున్నారు.

రేషన్ దుకాణాల్లో స్టాక్ వివరాల పట్టికను ఏర్పాటు చేయాలి

చౌక ధరల దుకాణాల్లో స్టాక్ వివరాలతో కూడిన పట్టికను విధిగా ప్రదర్శించాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హన్మంతు అధికారులను ఆదేశించారు. గురువారం వర్ని మండలం జాకోరా, జలాల్‌పూర్ గ్రామాల్లో 8వ నెంబర్ రేషన్ షాపును ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. లబ్ధిదారులతో సన్న బియ్యం పంపిణీ చేస్తున్న తీరును పరిశీలించారు. స్టాక్ వివరాల పట్టిక కనిపించకపోవడంతో ఒకింత అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వం పేద కుటుంబాల వారికి బియ్యం అందిస్తున్న నేపథ్యంలో వారికి ప్రజా పంపిణీ ద్వారా ఉచితంగా బియ్యం పారదర్శకంగా పంపిణీ చేయాలని ఎలాంటి ఇబ్బందులు అవకతవకలు లేకుండా పర్యవేక్షణ చేయాలని డీఎస్‌వో అరవింద్ రెడ్డిని ఆదేశించారు.

ఉపాధి కూలీలకు ఉపశమనం

- కూలి రూ.300 నుంచి రూ.307కు పెంచిన కేంద్ర ప్రభుత్వం

7

గ్రామ పాలన అధికారుల నియామకానికి
దరఖాస్తుల ఆహ్వానం

నిజామాబాద్ అర్బన్, ఏప్రిల్ 3 (ఆంధ్రజ్యోతి): గ్రామ పాలన అధికారులుగా పనిచేయడానికి ఆసక్తిగల మాజీ వీఆర్‌వోలు/ వీఆర్‌ఏలు దరఖాస్తులు చేసుకోవాలని కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆసక్తిగల అర్హత కలిగిన వారు ఈనెల 16లోపు గూగుల్‌ఫామ్‌లో దరఖాస్తులు చేసుకోవాలని స్వయంగా సంతకం చేసిన కాపీని జిల్లా సమీకృత కలెక్టరేట్‌లో సమర్పించాలన్నారు. పని స్వభావం నియబనిబంధనలతో పాటు ఇతర వివరాల కోసం సీసీఎల్‌ఏ.తెలంగాణ.జీవోవి.ఇన్ వెబ్‌సైట్‌ను పరిశీలించాలని ఆయన సూచించారు. ఆసక్తిగల మాజీ వీఆర్‌వోలు/వీఆర్‌ఏలు నిర్ణీత గడువులోగా దరఖాస్తులు చేసుకోవాలని ఆయన కోరారు.

ఈవీఎం గోదాం పరిశీలన

నిజామాబాద్ అర్బన్, ఏప్రిల్ 3 (ఆంధ్రజ్యోతి): జిల్లా కేంద్రంలోని వినాయక్ నగర్‌లోగల ఈవీఎం గోదాంను కలెక్టర్ రాజీవ్ గాంధీ హన్మంతు గురువారం సందర్శించారు. సాధారణ పరిశీలన ప్రక్రియలో భాగంగా క్షేత్రస్థాయిలో సందర్శన చేశారు. ఈవీఎం గోదాంకు వేసిన సీళ్లను పరిశీలించారు. గోదాం వద్ద పోలీసు బందోబస్తు తీరును ఆయన గమనించారు. ఆయన వెంట ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు పవన్, సాత్విక్, తదితరులు ఉన్నారు.

సైబర్ నేరగాళ్ల మోసంతో
రూ. 70 వేలు ఖాళీ!

నవీపేట, ఏప్రిల్ 3 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని సుభాష్‌నగర్ కాలనీకి చెందిన సైబా వెంకటేష్ అనే వ్యక్తి సైబర్ నేరగాళ్ల మోసంతో రూ.70వేలను తమ అకౌంట్ నుంచి పోగొట్టుకున్నాడు. బాధితుడి కథనం ప్రకారం... వెంకటేష్ స్థానిక బాసర రోడ్డులో ఉన్న ఓ పెట్రోల్ బంక్‌లో క్యాషియర్‌గా పని చేస్తున్నాడు. గత నెల 31న పెట్రోల్ బంక్‌కు వచ్చిన లారీలో 3370రూపాయల విలువైన డీజిల్‌ను పోయగా సంబంధిత డబ్బులను స్కానర్ ద్వారా తన అకౌంట్‌లోకి వచ్చాయి. ఈ నెల 1న అతడు డ్యూటీ ముగించుకోవడానికి ముందు తన అకౌంట్‌లో ఉన్న 3370 రూపాయలను పెట్రోల్ బంక్ మేనేజర్ ఖాతాలో వేయడానికి ఫోన్‌పే ద్వారా ప్రయత్నించాడు. ఈ సమయంలో సంబంధిత డబ్బులు ఫోన్‌పే ద్వారా వెళ్లలేదు. దీంతో అతడు కస్టమర్ కేర్ నెంబర్‌కు ఫోన్ చేసి వివరాలు వెల్లడించాడు. కొంతసేపటి తర్వాత వెంకటేష్‌కు వాట్సప్ కాల్‌లో గుర్తు తెలియని వ్యక్తి ఫోన్ చేసి మీరు ఇంతకు ముందు కస్టమర్ కేర్‌కు ఫోన్ చేశారని మీ డబ్బులు ఫోన్‌పే ద్వారా వెళ్లడానికి తాను చెప్పిన విధంగా ఫోన్ ఆపరేట్ చేయాలని వివరించాడు. దీంతో అతడు చెప్పిన విధంగా ఫోన్ ఆపరేట్ చేయడంతో వెంకటేష్ ఖాతాలో ఉన్న 70వేల రూపాయలు మూడుసార్లలో 48వేలు, 20వేలు, 2వేల చొప్పున డ్రా అయ్యాయి. దీంతో తాను మోసపోయినట్లు గ్రహించిన బాధితుడు బుధవారం సైబర్ క్రైమ్‌లో ఫిర్యాదు చేశారు. ఈ విషయంపై స్థానిక బ్యాంకులో స్టేట్‌మెంట్‌ను పరిశీలించగా మండలంలోని ఒక గ్రామానికి చెందిన వ్యక్తి ఖాతాలో జమ అయినట్లు తెలిసిందని బాధితుడు పేర్కొన్నాడు. ఈ విషయంపై ఎస్సై వినయ్‌ని వివరణ కోరగా తమకు ఎలాంటి ఫిర్యాదు అందలేదని తెలిపారు.



• సిరికొండలో తడిసిన ధాన్యం వద్ద రోదిస్తున్న రైతు

అకాల నష్టం

- జిల్లాలో అకాల వర్షంతో దెబ్బతిన్న వరి పంట
- కల్లాలు, రోడ్లవెంట ఆరబోసిన ధాన్యం
- రాశుల్లోకి చేరిన వరద
- ధాన్యాన్ని కాపాడుకునేందుకు రైతుల తంటాలు
- ప్రభుత్వమే ఆదుకోవాలని బాధిత రైతుల వేడుకోలు

సిరికొండ/ధర్పల్లి ఏప్రిల్ 3 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో పలుచోట్ల కురిసిన అకాల వర్షం, ఈదురుగాలులతో రైతులకు భారీ నష్టం సంభవించింది. గురువారం ఉరుములతో కూడిన వర్షం పడడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. పొలాలతో పాటు రోడ్లవెంట ఆరబోసిన ధాన్యం తడిసి ముద్దయింది. తడిసిన ధాన్యాన్ని కాపాడుకునేందుకు రైతులు తీవ్రంగా ప్రయత్నించారు. సిరికొండ, ధర్పల్లి మండలాల్లో కురిసిన భారీ వర్షంతో రోడ్ల వెంట, కల్లాల వద్ద ఆరోబోసిన ధాన్యం రాశులు తడిసి ముద్దయ్యాయి. సుమారు గంటన్నర వరకు కురిసిన వర్షానికి సిరికొండ మండలంలోని గడ్కోల్, వ ఎఫా కేర్ న గ ర్, కొండపూర్, రావుట్ల, న్యావనంది, కొండూర్ సిరికొండ, రామడుగు, చిన్నవాల్గోట్, హుస్సేన్‌నగర్ తదితర గ్రామాల్లో భారీగా నష్టం సంభవించింది. రోడ్లపై ఆరబోసిన ధాన్యం వరద నీటికి కొట్టుకపోగా, పొలాల్లో ఎండబెట్టిన ధాన్యంలో నీళ్లు నిలిచాయి. రైతులు తడిసిన ధాన్యాన్ని చూసి కంటతడి పెట్టుకున్నారు. తడిసిన ధాన్యంలో నుంచి నీటిని తొలగించడానికి విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు. కుప్పలుగా పోసిన ధాన్యంలోకి వర్షపు నీళ్లు వెళ్లకుండా టార్పాలిన్‌లను కప్పుకోవడంతో కొందరు రైతులు కాపాడుకున్నట్లయింది. అలాగే ధర్పల్లి మండలంలో గురువారం మధ్యాహ్నం అరగంట సేపు కురిసిన వర్షంతో రైతులు వరి కల్లాల వద్దకు పరుగులు తీశారు. ధాన్యం కుప్పలుగా పోసుకొని ఎండబెట్టుకుంటున్న సమయంలో వర్షం ఒక్కసారిగా రావడంతో ధాన్యం తడిసి ముద్దయింది. ఓ వైపు భూగర్భ జలాలు అడుగంటిపోవడం, మరో వైపు వడగండ్ల వాన, అకాల వర్షంతో రైతులు ఉక్కిరిబిక్కిరి అయ్యారు. తడిసిన ధాన్యాన్ని ఆరబెట్టేందుకు రైతులు నానా ఇబ్బందులు పడ్డారు. ఇంకా వరి కోతకు రాని పంటలు నేలరాలాయి. తడిసిన ధాన్యాన్ని పరిశీలించి ప్రభుత్వమే పంటను కొనుగోలు చేసి తమను ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.



గడ్కోల్‌లో వరదకు కొట్టుకుపోయిన ధాన్యం



• ధర్పల్లిలో వరి కుప్ప చుట్టూ చేరిన వరద

సన్న బియ్యం పంపిణీలో
కేంద్రం వాటా అధికం

- అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ

సుభాష్‌నగర్, ఏప్రిల్ 3 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సన్న బియ్యం పంపిణీలో కేంద్ర ప్రభుత్వ వాటా అధికమని అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ అన్నారు. జిల్లా కేంద్రంలోని నాందేవ్‌వాడ మున్సిపల్ జోనల్ కార్యాలయం 21వ రేషన్‌షాపులో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లా డారు. గరీబ్ కల్యాణ్ యోజన పథకం ద్వారా దేశ వ్యాప్తంగా 80కోట్ల మందికి ఉచిత రేషన్ బియ్యం, గోదుమలు కేంద్ర ప్రభుత్వం సరఫరా చేస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో సుమారు 96లక్షల రేషన్ కార్డు లబ్ధిదారులకు ఒక్కొక్కరికి 5కేజీల బియ్యం ఉచితంగా కేంద్రమే ఇస్తుం దన్నారు. హమాలీ, గోదాం, సెస్ అన్నీ ఖర్చులు కలుపుకుంటే కేజీ బియ్యంపైన సుమారు 38రూపాయలు కేంద్రం భరిస్తుందన్నారు. రాష్ట్రా నికి 5800 కోట్లు కేంద్రమే చెల్లిస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రధాని నరేంద్రమోది కల్యాణ్ యోజన పథకం కింద ఏ ఒక్క వలస కార్మికుడు, పేదవాడు ఆకలితో ఉండకూడదని దేశమంతా ఉచిత రేషన్‌ను సరఫరా చేస్తున్నారన్నారు. గత ప్రభుత్వం మాదిరిగానే కాంగ్రెస్ ప్రభుత్వం కూడా నరేంద్రమోదీ ఫొటో రేషన్‌కార్డుపైన, కొనుగోలు కేంద్రాల్లో పెట్టడం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జారీచేసే ప్రతి రేషన్‌కార్డుపైన, ప్రతి రేషన్ షాపులో కూడా ప్రధాని ఫొటో పెట్టాలని డిమాండ్ చేశారు. తెలంగాణ లో దాదాపు 30లక్షల దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని, అర్హులైన వారందరికి రాష్ట్ర ప్రభుత్వం రేషన్‌కార్డులు మంజూరు చేయాలన్నారు. రేషన్ డీలర్ల గౌరవ వేతనం, కమీషన్ల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీని నెరవేర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో డీలర్ దివ్య, మాస్టర్ శంకర్, ఏఎస్‌వో రవి రాథోడ్, తహసీల్దార్ బాల్‌రాజ్, గంగకిషన్, ఎర్రం సుధీర్ తదితరులు పాల్గొన్నారు.



నగరంలో బియ్యం తూకం వేస్తున్న ఎమ్మెల్యే ధన్‌పాల్

అసంపూర్తిగా రెండు జిల్లాల వారధి

- రూ.3కోట్ల25లక్షలతో ఐదు కిలోమీటర్లు రహదారి, బ్రిడ్జి నిర్మాణం పూర్తి
- మిగిలింది కిలోమీటర్ రహదారి మాత్రమే

7

ముందస్తుగానే ఆరో విడత
తాగునీరు విడుదల

- ఇష్టారాజ్యంగా నిజాంసాగర్ ప్రాజెక్టు అధికారుల ప్రణాళిక

జిల్లాలో నాలుగు బార్లకు
దరఖాస్తుల ఆహ్వానం

సుభాష్‌నగర్, ఏప్రిల్ 3 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో నాలుగు బార్లకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఎక్సైజ్ సూపరింటెండెంట్ మల్లారెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 3 బార్లు, ఆర్మూర్ మున్సిపాలిటీలో 1 బార్ ఏర్పాటు చేయడానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఆసక్తిగల దరఖాస్తుదారులు లక్ష రూపాయల డీడీ, నాన్ రిఫండబుల్, 2 పాస్‌పోర్టు సైజ్ ఫొటోలు, ఆధార్‌కార్డు, పాన్‌కార్డుతో పాటు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఏప్రిల్ 26 సాయంత్రం 5 గంటల వరకు జిల్లా ఎక్సైజ్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. 29న కలెక్టర్ చేతుల మీదుగా డ్రా తీయడం జరుగుతుందని తెలిపారు.

కెనాల్‌ను పరిశీలించిన సబ్ కలెక్టర్



శర్బత్ కెనాల్‌ను పరిశీలిస్తున్న దృశ్యం

బోధన్‌రూరల్,ఏప్రిల్3(ఆంధ్రజ్యోతి): బోధన్ పట్టణంలోని శర్బత్ కెనాల్ డీ40/11 కెనాల్‌తో పాటు తేజు కెనాల్‌ను ఆయన పరిశీలించారు. ఇరిగేషన్ శాఖ అధికారులతో కలిసి కెనాల్స్‌ను పరిశీలించారు. రైతులకు వచ్చే సీజన్‌లో ఇబ్బందులు కలగకుండా చివరి ఆయకట్టుకు నీరందేలా చర్యలు చేపట్టాలన్నారు. అదే విధంగా కెనాల్, కెనాళ్లపై ఉన్న కల్వర్టు పరిస్థితులపై ఆరా తీశారు. శిథిలావస్థలో ఉన్న కల్వర్టులను వెంటనే మరమ్మత్తులు చేయాలన్నారు.ఆయన వెంట సంబంధిత శాఖ అధికారులు తదితరులున్నారు.

● జాతీయ కుటుంబ ప్రయోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

జాతీయ కుటుంబ ప్రయోజన పథకం కింద 18నుండి 60సంవత్సరాల మధ్య వయసు ఉన్న కుటుంబానికి ఆదాయం అందించే వ్యక్తి సహజ మరణం చెందినట్లయితే అతని కుటుంబానికి రూ.20 వేల ఆర్థిక సహాయం అందజేయబడుతుందన్నారు. అర్హులైన కుటుంబాలు మీసేవ కేంద్రాల ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని, పూర్తి వివరాల కోసం సంబంధిత తహసీల్దార్లను సంప్రదించాలని ఆయన పేర్కొన్నారు.

దేగాంలో సైన్స్‌ల్యాబ్ నిర్మాణానికి శంకుస్థాపన



దేగాంలో సైన్స్ ల్యాబ్ నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే రాకేష్‌రెడ్డి

ఆర్మూర్‌రూరల్,ఏప్రిల్ 3(ఆంధ్రజ్యోతి):ఆలూర్ మండలం దేగాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశా లలో సర్వశిక్ష అభియాన్ సైన్స్ ల్యాబ్ నిర్మాణానికి ఎమ్మెల్యే పైడిరాకేష్‌రెడ్డి గురువారం భూమి పూజ చేశారు. కేంద్ర ప్రభుత్వం సైన్స్ ల్యాబ్ ఏర్పాటుకు రూ.13లక్షల 50 వేలు మంజూరు చేసింది. నిధులు మంజూరుకు కృషి చేసిన ఎంపీ, ఎమ్మెల్యేలకు గ్రామస్థులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమం లో బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్య వర్గ సభ్యుడు యాదగిరి, కార్యదర్శి శ్రీనివాస్, సొసైటీ వైస్‌చైర్మన్ , డైరెక్టర్లు పాల్గొన్నారు.

ఆస్తిపన్నుపై పట్టణ ప్రజలకు శుభవార్త

బోధన్‌రూరల్,ఏప్రిల్3(ఆంధ్రజ్యోతి): బోధన్ మున్సిపల్ కార్యాలయంలో గురువారం కమిషనర్ వెంకట నారాయణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన వివరాలను వివరించారు. 02-04-2025ద్వారా ఇంటి మరియు వ్యాపార సంస్థల ఆస్తి పన్నుపై 5శాతం డిస్కౌంట్ ప్రభుత్వం చేసిందన్నారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి పూర్తిగా ఆస్తి పన్ను చెల్లించిన వారికి 2025-26లో ఆర్థిక సంవత్సరంలో ఏప్రిల్ 1నుంచి ఏప్రిల్ 30వరకు 5శాతం రిబేట్ లభిస్తుందన్నారు. కావున పట్టణ ప్రజలు 2025-26ఆర్థిక సంవత్సరం ఆస్తి పన్ను చెల్లించి ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సంబంధిత ఏరియా బిల్ కలెక్టర్‌కు డబ్బులు చెల్లించి రసీదు పొందాలన్నారు. ఏమైనా అనుమానాలు ఉంటే మున్సిపల్ కార్యాలయంలో సంప్రదించాలని కోరారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ కోరారు.



నందిపేటలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న డీసీసీబీ చైర్మన్ రమేష్‌రెడ్డి



రావుట్లలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఐడీసీఎంఎస్ మేనేజర్ నగేష్



ధాన్యం లోడును పరిశీలిస్తున్న తహసీల్దార్

ప్రతి గింజనూ కొనుగోలు చేయడమే ప్రభుత్వ లక్ష్యం

● డీసీసీబీ చైర్మన్ కుంట రమేష్‌రెడ్డి

నందిపేట,ఏప్రిల్ 3(ఆంధ్రజ్యోతి): రైతులు పండించిన ప్రతీ ధాన్యం గింజను కొనుగోలు చేయడమే ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని డీసీసీబీ చైర్మన్ కుంట రమేష్‌రెడ్డి తెలిపారు. గురువారం నందిపేట మండలంలోని ఐలాపూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పరిధిలోని నందిపేట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా రమేష్‌రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో రూ.4లక్షల పైచీలుకు ఎకరాల్లో రైతులు వరిపంటను సాగు చేశారని, వాటిని కొనుగోలు చేయడానికి ప్రభుత్వం సుమారు 660 కేంద్రాలను ఏర్పాటు చేస్తోందని తెలిపారు. ఐకేపీ, మార్కెటింగ్, సహకార శాఖల ఆధ్వర్యంలో వరి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని డీసీసీబీ చైర్మన్ కుంటరమేష్‌రెడ్డి పేర్కొన్నారు.ఈకార్యక్ర మంలో స్థానిక సొసైటీ చైర్మన్ మీసాల సుదర్శన్, వైస్ చైర్మన్ బైన చిన్నారెడ్డి, డైరెక్టర్ కొండాపురం నర్సయ్య, సీఈవో దాసరి నరహరి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మంద మహిపాల్, వీడీసీసభ్యులు, నాయకులు ఉన్నారు.

వేల్పూర్: వేల్పూర్ మండలం రామన్నపేట్ గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఐకేపీ ఏపీఎం మాణిక్యం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు కష్టించి పండించిన ధాన్యాన్ని దళారులకు విక్రయించొద్దని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలోనే ధాన్యాన్ని అమ్ముకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సీసీ ప్రకాష్, జీపీ కార్యదర్శి, సీఏలు, మహిళ గ్రూప్ సభ్యులు, పాల్గొన్నారు.

మోపాల్: రైతులు కష్టపడి పండించిన ధాన్యాన్ని మధ్య దళారులకు అమ్ముకొని మోసపోకుండా ఉండేందుకే రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని ఏఎంసీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి అన్నారు. గురువారం మండలంలోని బాడ్సి ప్రాథమిక సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను బాడ్సి, ముదక్‌పల్లి, మంచిప్ప గ్రామాల్లో ప్రారంభించారు ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ మోహన్‌రెడ్డి, వైస్‌చైర్మన్ రాజకిషన్, పాలకవర్గం సభ్యులు, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

డిచ్‌పల్లి:రైతులు కష్టపడి పండించిన ధాన్యాన్ని దళారులకు విక్రయించి నష్టపోవద్దని ప్రభుత్వం కొనుగోలు చేసే ధాన్యం కేంద్రాల్లోనే విక్రయించి లబ్ధి పొందాలని విండో చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం మెంట్రాజ్‌పల్లి సహకార సంఘం వద్ద వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ధాన్యాన్ని దళారులకు విక్రయించి నష్టపోవద్దని కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి లబ్ధిపొందాలన్నారు. రైతుల శ్రేయస్సు కోసం రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందన్నారు.

మాక్లూర్: రైతులు తాము పండించిన పంట లను దళారులను నమ్మి మోసపోవద్దని ధాన్యాన్ని ప్రభుత్వమే కొను గోలు చేస్తుందని మాక్లూర్ సొసైటీ చైర్మన్ బూరొల్లా అశోక్ అన్నారు. గురువారం ఆలూర్ మండలంలోని డీకంపల్లి గ్రామంలో కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ఉపాధ్యక్షుడు శేఖర్, డైరెక్టర్లు దయాకర్‌రావు, చిన్నయ్య, నాయకులు శ్రీకాంత్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

నవీపేట: మండలంలోని మోకన్‌పల్లి పంచాయతీ పరిధిలోని అంజుమాన్ ఫారం, నవీపేట, నాగేపూర్‌లలో గురువారం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. అంజుమాన్ ఫారంలో ఐకేపీ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం భూమేష్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, గోవర్ధన్ రెడ్డి, ఉమా మహేశ్వర్ రావు, నారాయణ, సాయిలు, మహిళ సంఘాల సభ్యులు పాల్గొన్నారు. నవీపేటలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించగా ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ అబ్బన్న, వైస్ చైర్మన్ ప్రవీణ్ కుమార్, ఏవో నవీన్ కుమార్, కార్యదర్శి మహేష్, పలువురు డైరెక్టర్లు పాల్గొన్నారు. అలాగే నాగేపూర్‌లో జరిగిన ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవంలో సొసైటీ చైర్మన్ శైలేష్ కుమార్, ఏవో తదితరులు పాల్గొన్నారు.

సిరికొండ: దళారులను ఆశ్రయించి మోసపోవద్దని ఐడీసీఎంఎస్ మేనేజర్ నగేష్ రైతులను కోరారు. సిరికొండ మండలం రావుట్ల గ్రామంలో ఐడీసీఎంఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాన్ని గురువారం నగేష్ ప్రారంభించారు.రైతులను ఉద్దేశించి నగేష్ మాట్లాడుతూ ప్రభు త్వం మద్దతు ధరకు ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నందున రైతులందరు కొను గోలు కేంద్రాల్లోనే తమ దాన్యాన్ని అమ్ముకోవాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో రైతులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,సామెల్ శివాజీ, విఠల్,రాజేంద్రప్రసాద్, బాస్కర్,పంచాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

బోధన్‌రూరల్: బోధన్ మండలంలోని బర్దీపూర్ గ్రామంతో పాటు సాలూర గ్రామాలలో వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. బర్దీపూర్‌లో టీపీసీసీ డెలిగేట్ గంగాశంకర్, ఐకేపీ సెంటర్ ద్వారా కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ అల్లె జనార్ధన్, సీఈవో బస్వంత్ రావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, రైతులుపాల్గొన్నారు.

కోటగిరి: ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేస్తున్నట్లు తహసీల్దార్ గంగాధర్ వెల్లడించారు. కోటగిరి మండలంలో గురువారం ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియను తహసీల్దార్ పరిశీలించారు.

ఇందల్వాయి:మండలంలోని నల్లవెల్లి గ్రామంలో సొసైటీ ఆధ్వర్యంలో గురువారం వరి కొనుగోలు కేంద్రాన్ని సొసైటీ చైర్మన్ నోముల శ్రీనివాస్‌రెడ్డి గురువారం ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ నోముల శ్రీనివాస్‌రెడ్డి, సొసైటీ డైరెక్టర్లు శశిధర్‌రెడ్డి, పూదారి మనోహర్, సీఈవో తేజాగౌడ్, కోశాధికారి పిప్పరి చిన్నరాజన్న, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఒడ్డెరాజు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు దామసుమన్,గంగాధర్, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

మోర్తాడ్:మండలంలోని వడ్యాట్ గ్రామంలో గురువారం ఐకేపీ ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాన్ని ఏపీఎం ప్రమీలా, మార్కెట్ కమిటి డైరెక్టర్లు మహిపాల్, నవీద్‌లు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఐకేపీ సీసీలు తడకల శ్రీనివాస్, మహేందర్, వీవోఏలు స్వప్న, సుజాత, రాకేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

ఎన్నికలలో దివ్యాంగులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలు చేయాలి

● ఎన్‌పీఆర్‌డీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అడివయ్య



సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం

బోధన్‌రూరల్,ఏప్రిల్3(ఆంధ్రజ్యోతి): అసెంబ్లీ ఎన్నికలలో దివ్యాంగులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం తప్పకుండా అమలు చేయాలని, మే 24, 26వ తేదీల్లో బోధన్ పట్టణంలో దివ్యాంగుల చట్టాలు, సంక్షేమ పథకాలపై రాష్ట్ర సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని ఎన్‌పీఆర్‌డీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.అడివయ్య తెలిపారు. 33జిల్లాల నుంచి 500మంది ప్రతినిధులు హాజరుకానున్నారని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ దివ్యాంగుల హక్కుల జాతీయ వేదిక ఆధ్వర్యంలో నిర్వహించే ఈ సమావేశానికి దివ్యాంగులు అధిక సంఖ్యలో హాజరైన విజయవంతం చేయాలని కోరారు. ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న బ్లాక్‌లాగ్ పోస్టులను భర్తీ చేయడానికి ప్రత్యేక నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. స్థానిక సంస్థల్లో దివ్యాంగులకు ప్రాతినిధ్యం కల్పించేందుకు అసెంబ్లీలో చట్టం తేవాలని డిమాండ్ చేశారు. బోధన్‌లో నిర్వహించే రాష్ట్రస్థాయి సదస్సుకు వికలాంగులు అధిక సంఖ్యలో హాజరైన విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు బస్వరాజ్, జిల్లా అధ్యక్షులు గైని రాములు, జిల్లా కార్యదర్శి ఏశాల గంగాదర్, షేక్.నజీర్, ఎంపీఆర్‌డీ మహిళ విభాగం రాష్ట్ర కమిటీ సభ్యులు లక్ష్మి, భాను, నాయకులు రాజయ్య, పాల్గొన్నారు.

నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలి



భీమ్‌గల్‌లో ధర్నా చేస్తున్న బీజేపీ నాయకులు

భీమ్‌గల్‌టౌన్,ఏప్రిల్03(ఆంధ్రజ్యోతి):ఫ్లెక్సీ విషయంలో లక్ష్మీనారాయణపై దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్ ముందు ధర్నా చేపట్టారు. తన దుకాణానికి అడ్డుగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీని మూడు రోజుల తర్వాత తొలగించిన లక్ష్మీనారాయణపై అకారణంగా దాడి చేయడం హేయమైన చర్య అని కనుక నిందితులను అదుపులోకి తీసుకొని కఠిన చర్యలు చేపట్టాలని నినాదాలు చేపట్టి రోడ్డుపై బైఠాయించారు. విషయం తెలుసుకున్న సీఐ సత్యనారాయణ గౌడ్, భీమ్‌గల్, ఏర్గట్ల, కమ్మర్‌పల్లి ఎస్సైలు మహేష్, రాము సముదాయించే ప్రయత్నం చేశారు. ఈ ధర్నా లో బీజేపీ మండల నాయకులు ఆరె రవీందర్, నర్సయ్య, మహిపాల్, కొట్టాల అశోక్, సంధ్య రాజ్ తదితరలు పాల్గొన్నారు.

ఫ్లెక్సీ వివాదంలో నలుగురిపై కేసు నమోదు

భీమ్‌గల్,ఏప్రిల్03(ఆంధ్రజ్యోతి):భీమ్‌గల్ పట్టణ కేంద్రంలో బుధవారం రాత్రి జరిగిన ఫ్లెక్సీ విషయానికి చెందిన నలుగురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై మహేష్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం బస్టాండ్ సమీపంలో వేల్పూర్ రోడ్డులో గల భాగ్యలక్ష్మీ ఎంటర్ ప్రైజెస్ వద్ద ఒక వర్గానికి చెందిన వారు ఫ్లెక్సీని ఏర్పాటు చేసుకున్నారు. మూడు రోజులు దాటడంతో అట్టి ఫ్లెక్సీని తీసివేశాడని బుధవారం రాత్రి దాడి చేయడంతో బాధితు డు ఇచ్చిన ఫిర్యాదు మేరకు నలుగురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

గోదావరిలో వ్యవసాయ కూలీ మృతి

నవీపేట,ఏప్రిల్3(ఆంధ్రజ్యోతి): మండలంలోని నాళేశ్వర్‌కు చెందిన గోనేవార్ గంగాధర్(49)అనే వ్యవసాయ కూలీ గురువారం ప్రమాదవశాత్తు స్థానిక గోదావరిలో మునిగి మృతి చెందాడని ఎస్ఐ వినయ్ తెలిపారు. గ్రామంలోని ఒక రైతుకు చెందిన కరెంట్ మోటారు గోదావరి నదిలో పాడైపోవడంతో దానిని బయటకు తీయడానికి గంగాధర్ కూలీ పనికి వెళ్లాడని అన్నారు. ఇదే సమయంలో అతడు జారి నదిలో పడిపోవడంతో ఊపిరాడక మృతి చెందాడని ఎస్ఐ పేర్కొన్నారు. మృతుడి భార్య ఛాయ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

అనుమానాస్పదంగా మహిళ మృతి

ఎడపల్లి, ఏప్రిల్ 3(ఆంధ్రజ్యోతి): ఎడపల్లి మండలంలోని జైతాపూర్ గ్రామంలో అనుమానాస్పదంగా ఓమహిళ మృతి చెందిందని ఎడపల్లి ఎస్సై వంశీకృష్ణారెడ్డి తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం గ్రామనికి చెందిన పురిమేటి లక్ష్మి(35) అనే మహిళ ఈ నెల 1వ తేదీన నిజామాబాద్ వెళ్తానని ఇంట్లో చెప్పి వెళ్లిందని కాని గురువారం రోజున వాళ్ళ పంట పొలం దగ్గర పంటకాలువలో శవంగా కనిపించే సరికి మృతురాలి అన్న పురిమేటి నాగయ్య పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు నిమిత్తం శవాన్ని బోధన్ ఏరియా ఆస్పత్రికి తరలించినట్లు ఎస్సై తెలిపారు.

ప్లాస్టిక్ రహిత మున్సిపాల్టిగా తీర్చిదిద్దుదాం

ఆర్మూర్ టౌన్ , ఏప్రిల్03(ఆంధ్రజ్యోతి):ప్రతీ ఒక్కరు సింగిల్ యూస్ ప్లాస్టిక్‌ను నిషేద్ధించి ప్లాస్టిక్ రహిత మున్సిపాల్టిగా తీర్చిదిద్దుదామని మున్సిపల్ సానిటరి ఇన్‌స్పెక్టర్ గజానంద అన్నారు. గురువారం మున్సిపల్ కమిషనర్ రాజు ఆదేశాల మేరకు పట్టణంలోని 35వ వార్డులో తడి, పొడి హానికరమైన చెత్తపై మహిళలకు అవగాహన కల్పించారు. ప్రతీ ఒక్కరు చెత్తను మున్సిపల్ ట్రాక్టర్‌కు అందజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ పర్యావరణ ఇంజనీర్ పూర్ణమౌళి, వార్డు ఆఫీసర్ నర్సయ్య, ఆర్‌పి పల్లవి, గంగమణి, దీప, వనిత, యమున, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

స్థానిక సమస్యలు పరిష్కరించాలని సీపీఎం ధర్నా

ఆర్మూర్ టౌన్ , ఏప్రిల్03(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం వద్ద సీపీఎం ఆధ్వర్యంలో గురువారం 36వ వార్డులలో స్థానిక సంస్థలు పరిష్కరించాలని ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా సీపీఎం డివిజన్ కార్యదర్శి పల్లపు వెంకటేష్ మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలో కుక్కలు, కోతుల బెడద తీవ్రంగా ఉందని పలు వార్డులలో డ్రైనేజీలు సరిగా లేక నీరు నిలిచిపోతుందని, సుందరయ్య కాలనీలో మౌలిక వసతులు కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పట్టణ కార్యదర్శి కూతడి ఎల్లయ్య, నాగరాజు, సుజాత, నవీన్, లాల్యానాయక్, రఫీకన్, శర్మ, రజియ, రషిద, మౌలాన పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి పరామర్శ

జక్రాన్‌పల్లి, ఏప్రిల్ 3(ఆంధ్రజ్యోతి): మండలంలోని మనోహర్‌బాద్ గ్రామానికి చెందిన మాజీ ఉపసర్పంచ్ రోడ్డ సురేష్ అనారోగ్యంతో మృతి చెందగా ఆయన కుటుంబ సభ్యులను గురువారం మాజీ ఎంపీపీలు కే. అనంత్‌రెడ్డి, డికొండ హరిత శ్రీనివాస్‌లు పరామర్శించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులను ఓదార్చి, మనోధైర్యాన్ని కల్పించారు. వారివెంట మాజీ మండల కోఆప్షన్ సభ్యులు అక్బర్ ఖాన్, బాలయ్య, రోడ్డ సాయన్న ఉన్నారు.



పాదయాత్రలో పాల్గొన్న ఎమ్మెల్యే భూపతిరెడ్డి



జాన్కంపేట్ లో పాదయాత్రలో మాట్లాడుతున్న అన్వేష్‌రెడ్డి



మోర్తాడ్‌లో ప్రతిజ్ఞ చేయిస్తున్న ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్

అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని కాలరాస్తున్న మోదీ సర్కార్

● నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి

మోపాల్, ఏప్రిల్ 3 (ఆంధ్రజ్యోతి): రాజ్యాగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని కాలరాయడానికి కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తుందని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి మండిఎడ్డారు. గురువారం మోపాల్ మండల కేంద్రంలో జైబాపు.. జైభీం.. జై సంవిధాన్.. యాత్రను ఎమ్మెల్యే భూపతిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా అందరికి సమాన హక్కులు కల్పించిన రాజ్యాంగ నిర్మాణ అంబేద్కర్ ఆలోచనలను మోదీ ప్రభుత్వం తుంగలో తొక్కేందుకు ప్రయత్నిస్తుందన్నారు. మహాత్మ గాంధీ అంబేద్కర్‌లు దేశ అభివృద్ధి కోసం ఎంతో కృషిచేశారని అందరికి సమన్యాయం జరిగే విధంగా అంబేద్కర్ రాజ్యాంగాన్ని రూపొందించారని పేర్కొన్నారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రజావ్యతిరేక విధానాలకు పాల్పడుతుందని అన్నారు. పేదరిక నిర్మూలన కోసం కాంగ్రెస్ పార్టీ ఎంతో కృషిచేస్తుందని అన్నారు. మోదీ సర్కార్ నల్లచట్టాలను తీసుకువచ్చి రైతాం గాన్ని అణచివేసే విధంగా ప్రయత్నిస్తుందన్నారు. నల్లచట్టాలకు వ్యతిరేకంగా కేంద్రంలో రైతులు పెద్దఎత్తున ఉద్యమించడం వల్లే కేంద్రం వెనుకడుగు వేసిందని గుర్తుచేశారు. మోది ప్రభుత్వం కుల మతాలను రెచ్చగొట్టి ప్రజలను భయబ్రాంతులకు గురిచేస్తుందని అన్నారు. కాంగ్రెస్ సర్కార్ చేపట్టిన జైబాపు.. జైభీం.. జై సంవిధాన్.. యాత్ర దేశ వ్యాప్తంగా ప్రారంభ మైందని అన్నారు. ఈ యాత్ర ప్రతి గ్రామంలో తిరుగుతూ కేంద్ర ప్రభు త్వం చేస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను వివరిస్తూ ప్రజలను చైతన్యవంతులను చేయాలనే ఆలోచనతో రాహుల్‌గాంధీ, సోనియాలు ఈ యాత్రను ప్రారంభించడం జరిగిందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ ముప్ప గంగా రెడ్డి, పీసీసీ డెలిగెట్ చంద్రశేఖర్ గౌడ్, యాత్ర ఇంచార్జి లింగం, జిల్లా కాంగ్రెస్ ఎస్టీసెల్ అధ్యక్షులు యాదగిరి, పార్టీ అధ్యక్షులు సాయిరెడ్డి, సొసైటీ చైర్మన్లు మోహన్‌రెడ్డి, గంగారెడ్డి,కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆర్మూర్‌రూరల్:ఆర్మూర్ మండలం గోవింద్ పేట్‌లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జైబాపు, జైభీమ్, జైసంవిధాన్ కార్య క్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు హాజరైన ఎస్టీ కార్పొరేషన్ చైర్మన్ తిరుపతి, ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వినయ్‌రెడ్డి, టీసీఎంఎస్ మాజీ చైర్మన్ మునిపల్లి సాయిరెడ్డి మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచించి ప్రపంచంలో ఎక్కడ లేని విధంగా అందరికి సమాన హక్కులు కల్పించారన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిన్నారెడ్డి, మాజీ చైర్మన్ బుల్లెట్ రమేష్‌రెడ్డి, మాజీ సర్పంచ్ గంగాధర్, నాయకులు వెంకట్‌రాంరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఏర్గట్ల: రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందని ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో జైబాపు జైభీమ్ జై సంవిధాన్ ముగింపు కార్యాక్రమంలో భాగంగా నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగాన్ని బలహీనపరచాలని చూస్తోందని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ ఉపాధ్యక్షుడు శివన్నోల్ల శివకుమార్, మండల పార్టీ అధ్యక్షుడు సోమ దేవరెడ్డి, బాల్కొండ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆడెం గంగాప్ర సాద్, గడ్డం జీవన్, బద్దం లింగారెడ్డి, పన్నాల నర్సారెడ్డి, ముస్కు మోహన్, మునిమాణిక్యం అజయ్, దండెవోయిన సాయి కుమార్, ఎండి మునీరుద్దీన్, రేండ్ల రమేష్, రేండ్లరాజారెడ్డి, శాంసన్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

వేల్పూర్ :అంబేద్కర్ తో పాటు ఎందరో మహాను బావుల ఆలోచనలో నుంచి పుట్టిన అతి పవిత్రమైన రాజ్యాంగాన్ని పరిరక్షించుకునే బాధ్యత మనందరిపై ఉందని రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్‌రెడ్డి అన్నారు. గురువారం వేల్పూర్ మండలం జాన్కంపేట్ గ్రామంలో ఏఐసీసీ పిలుపు మేరకు జైబాపు, జైభీమ్, జైసంవిధాన్ పాదయాత్రను ఆయన ప్రారంభిం చారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అనిల్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు నర్సారెడ్డి, కాంగ్రెస్ నాయకులు జేమ్స్ గంగారెడ్డి, శెట్టి వినోద్, నర్సింహం, శ్రీనివాస్, గాంధీ, జీజీ రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

మోర్తాడ్:కేంద్ర ప్రభుత్వంరాజ్యాంగాన్ని బలహీన పర్చాలని చూస్తుందని ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో జైబాపు, జైభీమ్, జైసంవిధాన్ ముగింపు సమావేశంలో ఆయన మాట్లాడారు. అంత కు ముందు మోర్తాడ్‌లోని ప్రధాన వీదుల్లో జైబాపు, జైభీమ్, జైసంవిధాన్ నినాదాలు చేస్తు బాల్కొండ నియోజకవర్గ ఇంచార్జి ముత్యాల సునీల్‌కు మార్ ఆధ్వర్యంలో పాదయాత్ర నిర్వహించారు. అనం తరం పద్మశాలి సం ఘం జరిగిన ముగింపు సమావేశంలో ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ మాట్లాడు తూ గత పది సంవత్సరాలుగా కేంద్ర ప్రభుత్వం ప్రజాస్వా మ్యంపై దాడి చేస్తుందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపా ధ్యక్షుడు శివనోల్ల శివకుమార్, వెల్మ భాస్కర్ రెడ్డి, పుప్పాల అశోక్, పాల్గొన్నారు.

నందిపేట: మండలంలోని షాపూర్, బజార్ కొత్తూర్ గ్రామాల్లో గురువారం డీసీసీబీ చైర్మన్ కుంట రమేష్ రెడ్డితో కలిసి కాంగ్రెస్ పార్టీ నాయ కులు పాదయాత్రలు చేశారు. అధిష్టానం ఇచ్చిన పిలుపు మేరకు మహాత్మా గాంధీ, అంబేద్కర్ పోటోలతో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ నిర్వహిం చారు. ఇందులో భాగంగా మహనీయుల విగ్రహాలకు పూల మా లలు వేసి, కాంగ్రెస్ పార్టీ జెండాలను ఎగిరవేశారు. ఈ కార్యక్రమంలో మం డల పార్టీ అధ్యక్షులు మంద మహిపాల్, ఐలాపూర్ పీఏసీఎస్ చైర్మెన్ మీసాల సుదర్శన్, చింరాజ్‌పల్లి వైస్ చైర్మెన్ తేలు నర్సయ్య డైరెక్టర్‌లు ఉన్నారు.

బోధన్‌రూరల్: రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపైన ఉందని, ప్రజలను జాగృతం చేయడానికే కాంగ్రెస్ పార్టీ పాదయాత్ర చేపట్టిందని బోధన్ నియోజకవర్గ ఇన్‌చార్జి సత్యనారాయణ గౌడ్ అన్నారు. బోధన్ పట్టణంలోని ఆచన్‌పల్లి తదితర ప్రాంతాలతో పాటు బర్దీపూర్, పెంటాకలాన్ తదితర గ్రామాలలో గురువారం జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ పాదయాత్రను ప్రారంభించామన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ డెలిగేట్ గంగాశంకర్, పట్టణ అధ్యక్షులు పాషా మొయినోద్దీన్, మండల అధ్యక్షులు నాగేశ్వర్ రావు, మందర్నా రవి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు నరేందర్ రెడ్డి, హరికాంత్ చారి, ఆదినారాయణ, మాజీ మున్సిపల్ చైర్మన్ ఎల్లమయ్య, మాజీ కౌన్సిలర్లు శరత్ రెడ్డి, శ్రీకాంత్, దాము, వీరభద్రరావు, తలారి నవీన్, గుండెటి శంకర్, పాల్గొన్నారు.

కోటగిరి: భారత రాజ్యాంగాన్ని మార్చేందుకు బీజేపీ ప్రభుత్వం కుట్ర చేస్తుందని జిల్లా కాంగ్రెస్ నాయకులు జావేద్ అక్రమ్ ఆరోపించారు. కోటగిరి మండలంలో గురువారం జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమం నిర్వహించారు. మండలంలోని వల్లభాపూర్, యాద్గార్‌పూర్, ఎత్తొండ గ్రామాల్లో పాదయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మనోహర్, షాహిద్, సాయిబాబా, సలీం, మధు, ఆనంద్, సాయన్న పాల్గొన్నారు.

మెండోర:అందరి భవిష్యత్ కోసం జైబాపు జైభీమ్, జైసంవిధాన్ పాదయాత్రను వేల్పూర్ మార్కెట్ కమిటి చైర్మన్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొత్తింటి ముత్యం రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సలీం, సోం రాజేందర్, బద్ది సాయి, మౌలానా, మురళి, మధు, రాము, దేవేందర్, రవి, శ్రీనివాస్, లింగన్న తదితరులు పాల్గొన్నారు.

కమ్మర్‌పల్లి:మండలంలోని అమీర్‌నగర్, నర్సాపూర్, ఇనాయత్ నగర్ గ్రామంలో గురువారం ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్, బాల్కొండ నియోజకవర్గ ఇన్‌చార్జి ముత్యాల సునీల్ కుమార్, ఐడిసి ఎమ్మస్ చైర్మన్ బదావత్ తారాచంద్ జిల్లా,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాదయాత్రలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సుంకెట రవి, మార్కెట్ కమిటి చైర్మన్ పాలెపు నర్సయ్య, జిల్లా కార్యదర్శి తక్కూరి దేవేందర్, నాయకుడు పడిగెల ప్రవీన్, తక్కూరి దేవేందర్, జక్కుల రాజన్న, పాల్గొన్నారు.

వర్ని: రాజ్యాంగ పరిరక్షణ కోసం పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు తెలంగాణ రాష్ట్ర గిరిజన సహకార ఆర్థిక అభివృద్ధి సంస్థ చైర్మన్ కొట్నాక్ తిరుపతి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వర్ని మండల కోఆర్డినేటర్ మాజీ ఎంపీపీ గంగాశంకర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చంద్రశేఖర్, మార్కెట్ కమిటీ చైర్మన్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సురేష్ బాబా, పీసీసీ డెలిగేట్ డాక్టర్ కూనిపూర్ రాజారెడ్డి, మాజీ జడ్పీటీసీ హరిదాస్, రాష్ట్ర మైనారిటీ నాయకులు మహమ్మద్ భారీ, కిసాన్ ఖేత్ ఇన్‌చార్జి శనిగరం కిషన్, కృష్ణారెడ్డి, పాల్గొన్నారు.

డొంకేశ్వర్: భారతదేశాన్ని,రాజ్యాన్ని కాపాడు కుందాం అంటూ కాంగ్రెస్ పార్టీ పిలుపు మేరకు ఆర్మూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి వినయ్‌రెడ్డి ఆదేశానుసారం డొంకేశ్వర్ మండలంలోని తొం డాకూర్, దత్తాపూర్, మారం గంగసారం గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ నా యకులు జైబాపు, జైభీమ్, జైసంవిధాన్ పాదయాత్రను నిర్వహించారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్య క్షుడు భూమేష్‌రెడ్డి, మారంపల్లి లిఫ్ట్ చైర్మన్ బోజారెడ్డి, రమణ, దేగాం గంగారెడ్డి, వైఎస్ గంగాదర్ తదితరులు పాల్గొన్నారు.

వేల్పూర్:ఏఐసీసీ ఆదేశాల మేరకు జైబాపు, జైభీమ్, జైసంవిధాన్ కార్యక్రమంలో భాగంగా గురువారం వేల్పూర్ మండలం లక్కోర, అమీనాపూర్, హన్మాన్ నగర్‌లో కాంగ్రెస్ నాయకులు పాదయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గడ్డం నర్సారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అనీల్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు జేమ్స్ గంగారెడ్డి, సౌడ శ్రీనివాస్, రమన, చరణ్; నరేందర్, రాము, తదితరులు పాల్గొన్నారు.

నవీపేట: మండలంలోని జన్నేపల్లి, నాడాపూర్, గాంధీనగర్ తదితర గ్రామాలలో గురువారం కాంగ్రెస్ నాయకులు పాదయాత్ర నిర్వహించారు. జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా ఆయా గ్రామాలలో పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా భారత రాజ్యాంగ విశిష్టత గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతి



డొంకేశ్వర్‌లో..



మెండోరలో పాదయాత్ర పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు



బజార్ కొత్తూర్‌లో..


మిర్జాపూర్‌లో బయట పడిన ద్వారకా పాలకుడి విగ్రహం


విగ్రహానికి పూజలు చేస్తున్న సీఐ రాజేష్

మిర్జాపూర్‌లో బయటపడిన ద్వారకా పాలకుడి విగ్రహం

నసురుల్లాబాద్, ఏప్రిల్ 3 (ఆంధ్రజ్యోతి): మండలంలోని మిర్జాపూర్ గ్రామంలో ద్వారకా పాలకుడి పురాతన విగ్రహం బయటపడిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళితే గ్రామస్థులు తెలిపిన వివరణ ప్రకారం. గ్రామంలోని మైనారిటీ శ్మశాన వాటిక సమీపంలో పురాతన విగ్రహం కొద్దిగా బయటపడడంతో గ్రామస్థులు పోలీసులకు సమాచారం అందజేశారు. గురువారం రూరల్ సీఐ రాజేష్, ఎస్సై లావణ్యతో సహా పోలీసులు గ్రామానికి చేరుకొని గ్రామస్తులతో కలిసి పురాతన విగ్రహాన్ని తవ్వి బయటకు తీశారు. కాగా ఈ విగ్రహం ద్వారకా పాలకుడి విగ్రహంగా గ్రామస్థులు గుర్తించారు. అనంతరం గ్రామస్థులు అందరూ కలిసి హనుమాన్ ఆలయంలో విగ్రహాన్ని పెట్టి పూజించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ ఈ బయటపడిన విగ్రహం ద్వారకా పాలకుడు అంటే పురాతన కాలంలో గ్రామానికి నాలుగు దిక్కులు రక్షకుడిగా ఉండేవాడన్నారు. గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్సై లావణ్య పోలీసులతో భారీ బందోబస్తు నిర్వహించారు.

గ్రామీణ ప్రజలను చైతన్యవంతం చేయాలి



ఎన్‌ఎస్‌ఎస్ క్యాంప్‌లో మాట్లాడుతున్న టీయూ వీసీ యాదగిరిరావు

డిచ్‌పల్లి, ఏప్రిల్ 3 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ విశ్వవిద్యాలయంలో విద్యాభ్యాసం చేస్తూ సమాజ శ్రేయస్సు కోసం ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్లుగా పనిచేస్తున్న ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ - 1, 4 విద్యార్థులందరూ సమాజ శ్రేయస్సు కోసం తమవంతు చేయూతనందించాలని టీయూ వీసీ ప్రొఫెసర్ యాదగిరిరావు సూచించారు. గురువారం సుద్దపల్లి గ్రామంలో సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ప్రవీణ్ మామిడాల, పీఆర్‌వో పున్నయ్యతో కలిసి వేసవికాల ప్రత్యేక శిబిరాన్ని సుద్దపల్లిలో వారం రోజుల పాటు జరిగే శిక్షణ కార్యక్రమాన్ని వీసీ ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థులు నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవాలని విద్యార్థులు కేవలం అకాడమిక్ బోధన పరంగానే ఉండకుండా సంఘ సామాజిక సేవా కార్యక్రమాల్లో ముందుకు రావాలన్నారు. యూనివర్సిటీ పీఆర్‌వో పున్నయ్య మాట్లాడుతూ ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్లు సమాజం పట్ల గౌరవ భావాన్ని పర్యావరణం పట్ల ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. ప్రిన్సిపల్ మామిడాల ప్రవీణ్ మాట్లాడుతూ ఈనెల 3 నుంచి 10 వరకు గ్రామంలో చైతన్య కార్యక్రమాలు నిర్వహిస్తామని గ్రామీణ ప్రజలు ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్లకు చేయూతనందించాలన్నారు. ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ స్రవంతి మాట్లాడుతూ విద్యార్థులంతా సమాజ సేవ కోసం ముందుకు వచ్చేందుకే ఎన్‌ఎస్‌ఎస్ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ రూపా సతీష్, కార్యదర్శి కవిత, వాలంటీర్లు పాల్గొన్నారు.

జ్యోతిరావు పూలే ఆశయసాధన కోసం కృషి

డిచ్‌పల్లి, ఏప్రిల్ 3 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ విశ్వవిద్యాలయంలో విద్యాభ్యాసం చేస్తున్న విద్యార్థిని, విద్యార్థులు జ్యోతిరావు పూలే ఆశయ సాధన కోసం చేయూతనందించాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందని టీయూ వీసీ ప్రొఫెసర్ యాదగిరిరావు, రిజిస్ట్రార్ యాదగిరి, ప్రిన్సిపల్ మామిడాల ప్రవీణ్‌లు అన్నారు. గురువారం విశ్వవిద్యాలయంలో యూ జీ సెల్ ఆధ్వర్యంలో జ్యోతిరావుపూలే పోస్టర్లను వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జ్యోతిరావు పూలే జయంతి ఉత్సవాల్లో భాగంగా భారత జాతీయ అభివృద్ధి అనే అంశంపై 11న సెమినార్ నిర్వహిస్తున్నామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీహెచ్ ఆంజనేయులు, డాక్టర్ నీలిమ, డాక్టర్ పున్నయ్య, డాక్టర్ స్వప్న, రిటైర్డ్ హైకోర్టు జడ్జి సీతారామమూర్తి, తదితరులు పాల్గొన్నారు.


పోస్టర్లను ఆవిష్కరిస్తున్న వీసీ, రిజిస్ట్రార్‌లు

సీతారామ లక్ష్మణ ఆంజనేయ ధ్వజ స్తంభ ప్రతిష్ఠాపన


గుంజిలిలో పూజలు నిర్వహిస్తున్న వినయ్ కుమార్ రెడ్డి

మాక్లూర్, ఏప్రిల్ 3 (ఆంధ్రజ్యోతి): మండలంలోని గుంజిలి గ్రామంలో సీతారామ లక్ష్మణ ఆంజనేయ సమేత ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ ఆర్మూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి వినయ్‌కుమార్ రెడ్డి గురువారం పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధి కమిటీతో గ్రామ కమిటీ వారు రామాలయ అభివృద్ధికి నిధులు కావాలని వినయ్ కుమార్‌రెడ్డి దృష్టికి తేగ ప్రభుత్వం నుంచి మందిర కాంపౌండ్ వాల్ నిర్మాణానికి రూ. 5 లక్షలు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాక్లూర్ సొసైటీ ఛైర్మన్ అశోక్, డైరెక్టర్ దయాకర్‌రావు, బొలాపూర్ మాజీ సొసైటీ ఛైర్మన్ సుదర్శన్, సొసైటీ ఛైర్మన్ లక్ష్మీనారాయణ, నాయకులు శ్రీనివాస్, నవీన్ పాల్గొన్నారు.


గ్రామం నుంచి బ్రిడ్జి వరకు పూర్తయిన హసాకొత్తూర్-మెట్ల చిట్టాపూర్ రహదారి


లోతట్టు వాగుపై నిర్మించిన బ్రిడ్జి


అసంపూర్తిగా మిగిలి ఉన్న హసాకొత్తూర్-మెట్ల చిట్టాపూర్ రహదారి

అసంపూర్తిగా రెండు జిల్లాల వారధి

● రూ.3 కోట్ల 25 లక్షలతో ఐదు కిలోమీటర్ల రహదారి, బ్రిడ్జి నిర్మాణాలు పూర్తి ● ఇక మిగిలింది కిలోమీటర్ రహదారి మాత్రమే ● పనులు పూర్తిచేయించాలని కోరుతున్న గ్రామస్థులు

కమ్మర్‌పల్లి, ఏప్రిల్ 3 (ఆంధ్రజ్యోతి): మండలంలోని హసాకొత్తూర్ నుంచి జగిత్యాల జిల్లా మెట్‌పల్లి మండలం మెట్ల చిట్టాపూర్ రహదారి అసంపూర్తిగా మిగిలి ఉండడంతో ప్రయాణాలు సాగించే స్థానిక రైతులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కుంటున్నారు. రెండు జిల్లాలకు వారధిగా నిలిచే ఈ రహదారి కోసం హసాకొత్తూర్ గ్రామస్థులు, ఈ ప్రాంత రైతులు కొంత కాలంగా ఎదురుచూస్తున్నా అప్పటి నాయకులు పట్టించుకోలేదు. ఈ రహదారి ఆవశ్యకతను గుర్తించిన అప్పటి మిషన్ భగీరథ వైస్ ఛైర్మన్ మాజీమంత్రి ప్రస్తుత బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకుని గ్రామం నుంచి మెట్లచిట్టాపూర్ గ్రామ రహదారి వరకు సుమారు 6 కిలోమీటర్ల బీటీ రహదారితోపాటు లోతట్టు వాగుపై బ్రిడ్జి నిర్మాణం కోసం 3 కోట్ల 25 లక్షల సీఆర్ఆర్ నిధులు మంజూరు చేయిచి 2018 జూన్11న శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు. అయితే గ్రామం నుంచి ఐదు కిలోమీటర్ల దూరం వరకు బీటీ రోడ్డు, లోతట్టు వాగుపై బ్రిడ్జి నిర్మాణ పనులు పూర్తయినా మిగిలిన కిలోమీటర్ రహదారి బీటీకి నోచుకోలేదు. అక్కడున్న ఇద్దరు రైతులు వివాదం మధ్య పనులు నిలిచిపోయాయి. చౌట్‌పల్లి, హసాకొత్తూర్ ఇరుగ్రామల వారు రైతుల మధ్య సయోధ్య కుదుర్చడంతో వివాదం సద్దుమనిగింది మంజూరైన 3 కోట్ల 25 లక్షల రూపాయలు 5 కిలోమీటర్ల బీటీ రోడ్డు, బిడ్జి పనులకు నిధులు సరిపోవడంతో మిగిలిన కిలోమీటర్ రహదారి పనులకు తిరిగి నిధులు అవసరమయ్యాయి. ఇందుకోసం ప్రతిపాదనలు సైతం రాష్ట్ర ప్రభుత్వానికి అందాయి. కాని అంతలోనే ఎన్నికలు రావడం... ప్రభుత్వం మారడంతో నిధుల మంజూరు నిలిచిపోయింది. దీంతో రెండు గ్రామాల వారధిగా ఉపయోగపడే హసాకొత్తూర్ - మెట్ల చిట్టాపూర్ రహదారి కిలోమీటర్ మేర అర్ధంతరంగా నిలిపోయింది.

● నిధులు మంజూరు చేయించి పనులు పూర్తిచేయించాలి

ధర్పల్లి సతీష్, వీడీసీ అధ్యక్షుడు, హసాకొత్తూర్



హసాకొత్తూర్- మెట్ల చిట్టాపూర్ రహదారి మిగులు పనులకు నిధులు మంజూరి చేయించి పనులు పూర్తి చేయించాలని ఈ ప్రాంత రైతులకు ఎంతగానో ఉపయోగపడే రహదారి పట్ల సంబంధిత శాఖ అధికారులు, ఈ ప్రాంత ప్రజాప్రతినిధులు ప్రత్యే శ్రద్ధ చూపాల్సిన అవసరం ఉంది.

● ఈ రహదారి రెండు జిల్లాలకు వారధి: దొడ్డాయి లక్ష్మణ్, రైతు, హసాకొత్తూర్

హసాకొత్తూర్- మెట్ల చిట్టాపూర్ రహదారి రెండు జిల్లాలు నిజామాబాద్, జగిత్యాల జిల్లాలకు వారధిలాంటిది. జగిత్యాల జిల్లా మెట్‌పల్లి వెల్లడానికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. మంజూరైన నిధులు ఐదు కిలోమీటర్ల బీటీ రోడ్డు, బ్రిడ్జీ నిర్మాణాలకు సరిపోగా మిగిలిన కేవలం ఒక కిలోమీటర్ రహదారికి నిధులు లేక అర్ధాంతరంగా నిలిచింది. ప్రజాప్రతినిధులు అటు రైతులకు, ఇటు గ్రామస్థులకు ఎంతగానో ఉపయోగపడే ఆవశ్యకతను గుర్తించి నిధులు మంజూరు చేయించి పనులు చేపట్టాలి.

● రహదారి మిగులు పనులకు సర్వే జరిగింది :మేఘన, ఏఈ, పీఆర్

హసాకొత్తూర్ - మెట్ల చిట్టాపూర్ రహదారి మిగులు కిలో మీటర్ రహదారి నిర్మాణం కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాం అయితే ఇటీవలే సర్వే కూడా జరిగింది. త్వరలోనే నిధులు వచ్చే అవకాశం ఉంది. నిధులు మంజూరు కాగానే పనులు యుద్ధ ప్రాతిపాదికన ప్రారంభిస్తాం.

ఉపాధి కూలీలకు ఉపశమనం

● కూలి రూ.300 నుంచి రూ.307కు పెంచిన కేంద్ర ప్రభుత్వం


మద్నూర్, ఏప్రిల్ 3 (ఆంధ్రజ్యోతి) : మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పని చేసే కూలీలకు కేంద్ర ప్రభుత్వం కూలీ రేట్లను ఈ ఆర్థిక సంవత్సరంలోకూలీలకు చెల్లించే దినసరి కూలీ రేటును పెంచుతూ నిర్ణయం తీసుకుంది. ఉపాధికూలీలకు ఆర్థిక భరోసా కల్పించాలనే ఉద్దేశంతో రోజు వారి కూలీ డబ్బులను రూ.300 నుంచి రూ.307లకు పెంచుతూ ఉత్తర్వులు జారీ చేసింది. ఏప్రిల్ ఒకటి నుంచి పెంచిన కూలీ రేటు అమలులోకి వచ్చినట్లు ఏపీవో పద్మ తెలిపారు. వలసలకు అడ్డుకట్ట వేసి గ్రామాల్లోనే పనులుచూపేందుకు మహాత్మా గాంధీ జాతీయ ఉపాధిహామీ పథకాన్ని 2005 కేంద్ర ప్రభుత్వం ప్రారంభించింది. ప్రారంభంలో దినసరి కూలీ 87.50లు, పదేళ్ళ కిందట వరకు ఆ మొత్తం రూ. 193లకు వరకు ఉండేది. అనంతరం కూలీ ఏటా రూ. 10 నుంచి 30 వరకు పెంచుతూ వచ్చింది. 2022లో రూ.12లు పెంచగా 2023లో రూ. 15 వేలు అదనంగా చెల్లించింది. 2024లో రూ.28లు కూలీ రేట్లను పెంచింది. ఈ ఏడాది మాత్రం కేవలం రూ. 7లకే పెంపును పరిమితం చేసింది. ఈ మేరకు దినసరి కూలీ రూ.300 నుంచి 307లుగా నిర్ణయించి కేంద్రం ఇటీవల ఉత్తర్వులు జారీ చేసింది.


ఉత్సాహంగా ఉపాధి పనులు చేస్తున్న కూలీలు

కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా 250222 జాబ్ కార్డు కలిగి ఉండగా 12,5001 కార్డుల వారు పనిచేస్తున్నారు. ఉమ్మడి మద్నూర్ మండలంలో 15,210 జాబ్ కార్డులు ఉండగా 6358 జాబ్ కార్డుల వారు ఉపాధి కూలీ పనులకు వస్తున్నట్లు అధికారులు వెల్లడించారు.

ముందస్తుగానే ఆరో విడత తాగునీటి విడుదల

● ఇష్టారాజ్యంగా అధికారులు రూపొందించిన ప్రణాళిక


నిజాంసాగర్‌లో అడుగంటిన నీటి సామర్థ్యం


కొనసాగుతున్న ప్రధాన కాలువ నీటి విడుదల

నిజాంసాగర్, ఏప్రిల్ 3 (ఆంధ్రజ్యోతి): ఉభయ జిల్లాల వరప్రదాయిని నిజాంసాగర్ ప్రాజెక్టు. ఈ ప్రాజెక్టు నుంచి యాసంగి సాగుకు నీటిని విడుదల చేసేందుకు నీటి పారుదల శాఖ అధికార యంత్రాంగం ప్రణాళిక రూపొందించారు. అధికార యంత్రాంగం ప్రణాళిక బద్ధంగా నీటిని విడుదల చేయకుండా ఇష్టారాజ్యంగా నీటిని విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టు నుంచి యాసంగికి ఆరు విడతలుగా నిజాంసాగర్ ప్రాజెక్టు నుంచి 11.395 టీఎంసీలు నీటిని విడుదల చేసేందుకు ప్రణాళిక రూపొందించిన విషయం తెలిసిందే. నీటి పారుదల శాఖ అధికారులు యాసంగికి సంవత్సరం డిసెంబరు 13న మొదటి విడత నీటిని విడుదల చేశారు. ఆరు విడతలుగా నిజాంసాగర్ ప్రాజెక్టు నుంచి నీటిని విడుదల చేస్తే ఆయకట్టు కింద వేసిన వరి పంట చేతికొంచే అవకాశం ఉంటుందని అధికారులు వెల్లడించారు. అధికార యంత్రాంగం ఇష్టారాజ్యంగా వివరిస్తూ ప్రణాళిక ప్రకారంగా నీటిని విడుదల చేయటం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఆరో విడత ఏప్రిల్ 6న నీటిని విడుదల చేయాల్సి ఉండగా అధికారులు ముందస్తుగానే ఏప్రిల్ 2న నీటిని విడు దల చేశారు. నిజాంసాగర్ ప్రాజెక్టు నుంచి యాసంగి సాగుకు 11.395 టీఎంసీల విడుదల చేయాల్సి ఉంటుంది. ప్రాజెక్టులో ప్రస్తుతం 145 అడుగులకు గాను 1394.44 అడుగుల నీటి సామర్థ్యం కలిగి 17. 802 టీఎంసీలకు గాను 6.463 టీఎంసీల నీరు నిల్వ ఉంది. నిజాంసాగర్ ప్రాజెక్టు నుంచి ప్రధాన కాలువ వెంట ఆరో విడత పేరిట వెయ్యి క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు.

మెండోరలో కంపు కొడుతున్న డ్రైనేజీలు

భీమ్‌గల్ రూరల్, ఏప్రిల్ 3 (ఆంధ్రజ్యోతి): మెండోర గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థ సరిగ్గా లేక గ్రామ ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. మురుగు కాలువల్లో చెత్తా చెదారం నిండిపోయి దుర్గంధం వెదజల్లుతుంది. దీంతో దోమలు, ఈగలు విపరీతంగా పెరిగి రోగాల భారిన పడుతున్నామని కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలోని 12వ వార్డు ఎస్సీ కాలనీలో మురుగు కాలువలు శుభ్రం చేయక రెండేళ్లు అవుతుందని ఎన్నిసార్లు గ్రామ పంచాయతీ అధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదన్నారు. అలాగే ఈ వార్డుకు మిషన్ భగీరథ నీరు రాక తాగునీటికి ఇబ్బందులు పడుతున్నామని నీటిని దూర ప్రాంతాల నుంచి తెచ్చుకుంటు న్నామని కాలనీవాసులు తెలిపారు. అలాగే డ్రైనేజీ ఈ కాలనీ వరకు నిర్మించి వదిలేశారని దీనితో మొత్తం మురుగునీరు అక్కడికి వచ్చి చేరి ఒక కుంటల ఏర్పడింది. దుర్వాసన సమస్యలతో కాలనీవాసులు బయటకు రావడానికి భయపడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మురుగు కాలువలు శుభ్రం చేసి, దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని, మిషన్ భగీరథ నీటిని ఎస్సీ కాలనీకి వచ్చేట్లు చూడాలని కోరుతున్నారు.



చెత్తా చెదారం, పిచిమొక్కలతో నిండిన డ్రైనేజీలు

చిట్టాపూర్, సుర్బిర్యాల్ లిఫ్ట్ పనులు ప్రారంభం

● పథకం ద్వారా 9274 ఎకరాలకు సాగునీరు
● హర్షం వ్యక్తం చేస్తున్న రైతులు

ఆర్మూర్ రూరల్, ఏప్రిల్ 3 (ఆంధ్రజ్యోతి): శ్రీరాంసాగర్ బ్యాక్ వాటర్ నుంచి బాల్కొండ నియోజకవర్గంలోని చిట్టాపూర్, ఆర్మూర్ నియోజక వర్గంలోని ఫత్తెపూర్, సుర్బిర్యాల్ ఎత్తిపోతల పథకం పనులు ప్రారంభమయ్యాయి. ఈ ఎత్తిపోథల పథకం ద్వారా 9274 ఎకరాలకు సాగునీరు అందించనున్నారు. కొన్నేళ్లుగా తమకు సాగునీరు అందించడానికి లిఫ్టును ఏర్పాటు చేయాలని రైతులు కోరుతు వచ్చారు. ఎట్టకేలకు ప్రభుత్వం ఈ పథకం పనులకు శ్రీకారం చుట్టింది. ఆర్మూర్ మండలం కోమన్‌పల్లి శివారులోని గోదావరి తీరం ఎస్సారెస్పీ బ్యాక్ వాటర్ నుంచి పైప్‌లైన్ ద్వారా కోమన్‌పల్లిలోని శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద నిర్మించనున్న ఇంటెక్‌వెల్‌లోనికి నీటిని తరలించారు. అక్కడి నుంచి పైప్‌లైన్ ద్వారా సుర్బిర్యాల్, ఫత్తెపూర్, చిట్టాపూర్ గ్రామాలోని డిస్ట్రిబ్యూటర్లకు తరలించి అక్కడి నుంచి చెరువుల్లోకి, నేరుగా రైతుల పంట పొలాలకు సాగునీటిని అందించనున్నారు.

● రూ. 150 కోట్ల ప్రాజెక్టు

రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన ఎత్తిపోతల పథకానికి 150 కోట్లు కేటాయించింది. ఇందులో బాల్కొండ నియోజకవర్గంలోని చిట్టాపూర్, శ్రీరాంపూర్, బాల్కొండ గ్రామాలకు రూ.60 కోట్లతో 3474 ఎకరాలకు సాగునీరు అందించేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారు. ఆర్మూర్ నియోజకవర్గంలోని ఫత్తెపూర్, సుర్బిర్యాల్ గ్రామాలకు రూ. 90 కోట్లతో 5800 ఎకరాలకు ఈ లిఫ్ట్ ద్వారా సాగునీరు అందించాలని ప్రణాళిక రూపొందించారు. పనులు వేగవంతం చేసి ఎత్తిపోతల పథకాన్ని త్వరగా పూర్తి చేస్తే రైతులకు ఎంతో మేలు జరగనుంది.

ఘనంగా విష్ణుమూర్తి స్వామి వార్షికోత్సవం

● అలరించిన కుస్తీ పోటీలు



మోస్రా, ఏప్రిల్ 3 (ఆంధ్రజ్యోతి): చందూర్ మండలంలోని ఘన్‌పూర్ గ్రామంలో కరంగోళ స్వామి(విష్ణుమూర్తి)4వ వార్షికోత్సవ ఉత్సవాలను ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకొన్నారు. గురువారం ఉదయం స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసి అన్నప్రసాదం కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో కుస్తీపోటీలు నిర్వహించారు. కుస్తీపోటీలకు చుట్టు పక్కల గ్రామాల మల్లయోధులతో పాటు మహరాష్ట్ర, కర్నాటక ప్రాంతాల నుండి మల్లయోధులు తరలివచ్చి పాల్గొన్నారు. చివరి కుస్తీ 2వేల రూపాయల నగదును గెలుపొందిన మల్లయోధుడు జగదీష్‌కు ఆలయ కమిటీ అధ్యక్షులు, కార్యదర్శులు, డైరెక్టర్లు, గ్రామ పెద్దల చేతుల మీదుగా బహుమతిని అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, ఆయా మండలాల నుండి ప్రజలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

మోకన్‌పల్లి కేజీబీవీ పాఠశాలలో ఘనంగా వార్షికోత్సవ వేడుకలు



మోకన్‌పల్లి కేజీబీవీ పాఠశాలలో జరిగిన సాంస్కృతిక కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థినులు

నవీపేట, ఏప్రిల్ 3 (ఆంధ్రజ్యోతి): మండలంలోని మోకన్‌పల్లి కస్తూర్బా బాలికల పాఠశాలలో గురువారం పాఠశాల వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పీఎంశ్రీ యోజన కార్యక్రమంలో భాగంగా పాఠశాలకు చెందిన పలువురు విద్యార్థినులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా బాలికల విద్య అవశ్యకతపై నిర్వహించిన నాటిక అందరిని ఆలోచింపజేసింది. పాఠశాలకు చెందిన విద్యార్థినులు కరాటే మార్షల్ ఆర్ట్స్ పరేడ్‌ను నిర్వహించి అందరినీ ఆకట్టుకున్నారు. పాఠశాలలో చదివిన పూర్వ విద్యార్థిని శిరీష ప్రస్తుతం హైదరాబాద్‌లో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తున్నందున ఆమెతో పాటు ఆమె తండ్రిని ఉపాధ్యాయ సిబ్బంది శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో అశోక్, పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు మోహన్ రెడ్డి, మండల అధ్యక్షుడు భూమయ్య, ప్రధాన కార్యదర్శి శివకుమార్, జీఈసీవో భాగ్యలత, పాఠశాల ప్రత్యేక అధికారిణి కవిత, పలువురు స్థానిక నాయకులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.


సాంస్కృతిక కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థినులు

డీఏ, పీఆర్సీలను వెంటనే ప్రకటించాలి



డీఈవోకు వినతిపత్రం అందజేస్తున్న టీపీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు, జిల్లా అధ్యక్షుడు

నిజామాబాద్ అర్బన్,ఏప్రిల్ 3(ఆంధ్రజ్యోతి):కాంగ్రెస్ పార్టీ మేని ఫెస్టోలో ఉద్యోగులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని టీపీటీఎఫ్ రాష్ట్రఅధ్యక్షుడు చకినాల అనిల్‌కుమార్ డిమాండ్ చేశారు. గురువారం జిల్లా విద్యాశాఖ అధికారికి ఉపాధ్యాయుల సమస్యలపై వినతిపత్రం అంద జేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగు లకు బకాయిలు పడ్డ నాలుగు వాయిదాల డీఏను, 2023 జూలై నుంచి అమలు చేయాల్సిన పీఆర్సీని వెంటనే ప్రకటించాలన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి డీఏ, పీఆర్సీలు కావాలంటే నెలనెలా జీతాలు ఇవ్వలేని పరిస్థితి ఉందని ప్రకటించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఉద్యోగులు గొంతెమ్మ కోరికలు కోరడం లేదని వారికి న్యాయంగా రావాల్సిన బకాయిలను, దాచు కున్న సొమ్మును తిరిగి చెల్లించాలని మాత్రమే అడుగుతున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల సమయంలో విడుదల చేసిన మేనిఫెస్టోలో నిర్దిష్ట గడువులోపు పలు సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చిందన్నారు. పదో తరగతి మూల్యాంకనం కన్న ముందే పాత బకాయిలను చెల్లించాలని, మూల్యాంకనంలో ఆసక్తి ఉన్న ఉపాధ్యాయులకే అవకాశం ఇవ్వాలని అనారోగ్యంతో బాధపడుతున్న వారికి మినహాయింపు ఇవ్వాలని డీఈవోను కోరారు. డీఈవోను కలిసిన వారిలో టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు వెనిగళ్ల సురేష్, ప్రధాన కార్యదర్శి అర్వింద్ తదితరులు ఉన్నారు.

పోలీసు శాఖలో ఉద్యోగం కత్తిమీద సాములాంటిది



వీడ్కోలు పలుకుతున్న సీపీ సాయిచైతన్య

ఖిల్లా,ఏప్రిల్3(ఆంధ్రజ్యోతి):పోలీసుశాఖలో విధులు నిర్వహించడం అంటే కత్తిమీద సాము చేయడమేనని పోలీసు కమీషనర్ సాయిచైతన్య అన్నారు. మార్చి 31న పదవీ విరమణ చేసిన సిబ్బందికి వీడ్కోలు, సన్మాన కార్యక్రమాన్ని గురువారం ఆయన చాంబర్‌లో నిర్వహించారు. పదవి విరమణ చేసిన నాల్గోటౌన్‌లో ఏఎస్ఐగా విధులు నిర్వహించిన కే.రాఘవేందర్‌రావ్‌కు శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ పోలీసు శాఖలో ఎన్నో వత్తిళ్లను ఎదుర్కోని విధులు నిర్వహించడం గొప్ప విషయమన్నారు. విధి నిర్వహణలో ఎటువంటి రిమార్క్ లేకుండా విధులు నిర్వహించి పదవి విరమణ చేయడం అభినందనీయమన్నారు. ఈ వీడ్కోలు సమావేశంలో పోలీసు కార్యాలయం ఆఫీస్ సూపరింటెండెంట్ శంకర్, రిజర్వు ఇన్స్‌పెక్టర్స్ శ్రీనివాస్, తిరుపతి, అసోసియేషన్ అధ్యక్షుడు షకీల్‌పాషా, సిబ్బంది కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

డ్రంకెన్ డ్రైవ్‌లో ఐదుగురికి జైలు

● మరో పది మందికి జరిమానా

ఖిల్లా,ఏప్రిల్ 3(ఆంధ్రజ్యోతి):మద్యం సేవించి వాహనాలు నడిపిన ఐదుగురికి జైలు శిక్షా, మరో ఐదుగురికి జరిమాన విధించినట్లు పోలీసు కమీషనర్ సాయిచైతన్య తెలిపారు. వాహనాల తనిఖీల్లో బాగంగా ట్రాఫిక్ ఏసిపి. నారయణ నేతృత్వంలో ట్రాఫిక్ ఇన్స్‌పెక్టర్ ప్రసాద్ ఆధ్వర్యంలో నగరంలో వాహనాలు తనిఖీ చేస్తుండగా 15మంది మద్యం సేవించి వాహనాలు నడిపినట్లు గుర్తించామన్నారు. వీరికి కౌన్సిలింగ్ నిర్వహించి గురువారం ఉదయం కోర్టులో హాజరు పర్చడం జరిగిందన్నారు. వీరికి సెకండ్‌క్లాస్ మెజిస్ట్రేట్ నూర్‌జహాన్ 10మందికి రూ. 14,500ల జరిమాన విధించి మరో ఐదుగురికి రెండు రోజుల పాటు జైలు శిక్ష విధించినట్లు చెప్పారు.

రాజీవ్ యువవికాస్ దరఖాస్తుల స్వీకరణ కోసం ఆరు కౌంటర్ల ఏర్పాటు

సుభాష్‌నగర్, ఏప్రిల్ 3 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాస్ దరఖాస్తుల కోసం నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో ఆరు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు నగర కమిషనర్ దిలీప్ కుమార్ తెలి పారు. నగరంలోని 5జోన్ కార్యాలయాలతో పాటు నగరంలోని నగరపాలక సంస్థ కార్యాలయంలో ప్రత్యేక కౌంటర్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.దరఖాస్తుదారులు మొదటగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకొని అక్నాలెడ్జ్‌మెంట్ తో పాటు ఆధార్‌కార్డు తదితర దరఖాస్తుఫారాలను నగరపాలకసంస్థ కార్యాలయంతో పాటు జోన్‌కార్యాలయాల్లో అందజేయాలని కోరారు.రాజీవ్‌యువ వికాస్ దరఖాస్తుదారులు ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

బాలుడి అదృశ్యం

ఖిల్లా,ఏప్రిల్ 3(ఆంధ్రజ్యోతి):నగరంలోని ఒకటో టౌన్ పోలీసు స్టేషన్ పరిధిలోని బోధన్ బస్‌స్టాండ్ నుంచి మార్చి31న సాయంత్రం సంతోష్ అనే బాలుడు తప్పిపోయినట్లు బాలుడి తల్లి వాగ్మారీపూజ ఫిర్యాదు చేసినట్లు ఒకటో టౌన్ ఎస్‌హెచ్‌వో బి.రఘుపతి తెలిపారు. రంజాన్ పండుగ సందర్భంగా డబ్బులు అడుక్కోవడానికి బోధన్ బస్‌స్టాండ్‌కు కోటగిరి నుంచి వచ్చామని, అక్కడి నుంచి బయటకు వెళ్తున్నట్లుగా సంతోష్ నానమ్మతో చెప్పి వెళ్లి ఇంత వరకు రాలేదని ఫిర్యాదులో తెలిపినట్లు చెప్పారు. సంతోష్‌కు సుమారు 12ఏళ్ల వయసు ఉంటుందని ఆచూకి కోసం 8712659714, 9441058289 నంబర్లకు సంప్రదించాలని కోరారు. కేసు నమోదు చేసుకుని బాలుడి కోసం గాలిస్తున్నట్లు ఎస్‌హెచ్‌వో తెలిపారు.

పదో తరగతి వొకేషనల్ పరీక్ష ప్రశాంతం

నిజామాబాద్ అర్బన్, ఏప్రిల్ 3 (ఆంధ్రజ్యోతి):పదో తరగతి వొకేషనల్ పరీక్ష గురువారం ప్రశాంతంగా ముగిసింది. జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన పరీక్షకు మొత్తం 2220 మంది విద్యార్థులు హాజరుకావాల్సి ఉండగా 2179 మంది హాజరుకాగా 41 మంది గైర్హాజర య్యారు. జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ 3 పరీక్షా కేంద్రాలను, సిట్టింగ్ స్క్వాడ్ బృందాలు 24 పరీక్షా కేంద్రాలను తనిఖీ చేశాయి.

టీయూలో ఏబీవీపీ నాయకుల ఆందోళన

డిచ్‌పల్లి,ఏప్రిల్ 3(ఆంధ్రజ్యోతి):హెచ్‌సీయూలో 400 ఎకరాల భూమిని ప్రభుత్వం అమ్మచూపాలని చూడటం శోచనీయమని ఏబీవీపీజాతీయ కార్యవర్గ సభ్యుడు శివ విమర్శించారు.గురువారం హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో జరుగుతున్న ఆందోళన కార్యక్రమానికి సంఘీభావం తెలిపేందుకు విద్యార్థులకు సంఘీభావం తెలిపారు. శాంతియుతంగా నిరసన తెలుపుతున్న విద్యార్థుల పట్ల పోలీసులుదాడి చేయడం శోచనీయమన్నారు. హెచ్‌సీయూ భూములు అమ్మవద్దని శాంతి యుతంగా ధర్నా చేస్తున్న విద్యార్థులపై పోలీసులు లాఠీచార్జి చేయడం శోచ నీయమన్నారు. ఈ విషయంలో ప్రభుత్వం దిగివచ్చే వరకు తమ ఆందోళన కొనసాగుతా యన్నారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు విద్యార్థులు పాల్గొన్నారు.

మార్కండేయ మందిరంలో కోటి తలంబ్రాల దీక్ష

నిజామాబాద్‌కల్చరల్, ఏప్రిల్ 3 (ఆంధ్రజ్యోతి):భద్రాచలంలో ఈనెల 6వ తేదీన నిర్వహించనున్న సీతారాముల కల్యానానికి అవసరమయ్యే తలంబ్రాలను శ్రీరామకోటి భక్తసమాజం సంస్థ ఆధ్వర్యంలో కోటితలంబ్రాల యజ్ఞాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.గురువారం జిల్లా కేంద్రంలోని కోటగల్లిలో గల మార్కండేయ మందిరంలో 30కిలోల వడ్లను భక్తులుఒలిచి తలంబ్రాలు తయారు చేశారు. భక్తులు రామరామాన్ని స్మరిస్తూ తలంబ్రాలను కల్యాణానికి సిద్ధం చేశారు. ఈ సందర్భంగా శ్రీరామకోటి భక్త సమాజ వ్యవస్థాపక అధ్యక్షులు రామరాజు మాట్లాడు తూ గ్రామ గ్రామాల్లో భక్తులు స్వచ్ఛందంగా కోటి తలంబ్రాల దీక్షలో పాల్గొని తలంబ్రాలను తయారు చేయడం ఆనందంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కండేయ దేవాలయ కమిటీ ప్రతినిధులు, భక్తులు పాల్గొన్నారు.

హిందూ స్వరాజ్యస్థాపనకు తన ప్రాణాలను అర్పించాడు

● అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా



శివాజీ విగ్రహం వద్ద నివాళి అర్పిస్తున్న అర్బన్ ఎమ్మెల్యే

సుభాష్‌నగర్, ఏప్రిల్ 3 (ఆంధ్రజ్యోతి): ఛత్రపతి శివాజీ మహారాజ్ వర్ధంతి పురస్కరించుకొని గురువారం నాందేవ్‌వాడలో గల శివాజీ చౌక్‌లోని శివాజీ మహారాజ్ విగ్రహానికి అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ హిందూ హృదయ సామ్రాట్ ఛత్రపతి శివాజీ మహారాజ్ అని, హిందూ ధర్మరక్షణ కోసం మొగలులను ఎదురించి హిందూ స్వరాజ్యస్థాపనకు తన ప్రాణాలను అర్పించారని అన్నారు. నేటి యువత అక్బర్, బాబర్, ఔరంగజేబ్, మొగల్ చరిత్రకంటే ఛత్రపతి శివాజీ, వీరసావర్కర్, భగత్‌సింగ్, సుభాష్‌చంద్రబోస్ లాంటి మహనీయుల చరిత్ర తెలుసుకోవాలన్నారు. హిందు యువత మేల్కొని హిందూ ధర్మాన్ని పరిరక్షించాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. 2048నాటికి హిందూ దేశంగా మార్చడానికి ప్రతి హిందూ యువకుడు ప్రతిజ్ఞ చేయాలన్నారు. యు వత ఛత్రపతి శివాజీ మహారాజ్ మార్గంలో నడవాలని ఆకాంక్షించారు. లవ్‌జిహాద్ హిందూ మతాన్ని టార్గెట్ చేసే కుట్రను గుర్తించి ప్రతి హిందువు ధర్మాన్ని పరిరక్షించాలన్నారు. స్వామి వివేకానంద చెప్పినట్టు ఉక్కునరాలు, ఇనుప కండరాలు, వజ్రసంకల్పం కలిగిన యువతనే భవిష్యత్తు భారత దేశాన్ని నిర్మించగలరని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు ఎర్రం సుధీర్, మాస్టర్ శంకర్, పాల్గొన్నారు.

వేల్పూర్:మండలం రామన్నపేట్ గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో గురువారం ఛత్రపతి శివాజీ మహారాజ్ 345వ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఛత్రపతి శివాజీ చిత్రపటానికి అంబేద్కర్ సంఘం ప్రధాన కార్యదర్శి జాంబవ చామర్ పూలమాల వేసినివాళులు అర్పించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ శివాజీ మహారాజ్ చేసిన పోరాటం యువత స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. రైతుల కోసం అనేక సంస్కరణలు చేసిన గొప్ప యోధుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ అని, ఆయనత్యాగం మరువలేనిదని అన్నారు.ఈకార్యక్రమంలో మాజీఉపసర్పంచ్ చిన్నభూమేశ్వర్, అంబేద్కర్ సంఘ సభ్యులు నారాయణ, ఇతర సభ్యులు పాల్గొన్నారు.

నిజామాబాద్‌కల్చరల్: మహారాష్ట్ర యోధుడు ఛత్రపతి శివాజీ వర్ధంతిని పురస్కరించుకుని జిల్లా వ్యాప్తంగా హిందు సంస్థలు ఘన నివాళ్లులు అర్పించింది. శివాజీ విగ్రహానికి పూలమాల వేసి ఆయన సేవలను కొనియాడారు. జిల్లా కేంద్రంలోని నాందేవ్‌వాడ శివాజీచౌక్, రైల్వే స్టేషన్ చౌక్, మల్టీప్లెక్స్ చౌరస్తా, గుండారంలోని శివాజీ విగ్రహాలకు పూలమాల వేసి నివాళ్లు అర్పించారు.

● కొనసాగుతున్న సంతోషీ సాయిబాబా ఆలయ ప్రతిష్ఠాపన

నిజామాబాద్ కల్చరల్,ఏప్రిల్ 3(ఆంధ్రజ్యోతి): దేవదాయ,ధర్మదాయ శాఖ పరిధిలోని శ్రీసంతోషిసాయిబాబ ఆలయం పునఃనిర్మాణ ప్రతిష్ఠాపన పూజలు వైభంగా సాగుతున్నాయి. పూజల్లో భాగంగా గురువారం నూతన దేవతలకు అభిషేకాలు నిర్వహించి ధాన్యాధి వాసం, శయాధివాసం పూజలు నిర్వహించారు. వేద పండితులు పశుపతి శర్మ, రామశర్మ,మిట్టపల్లి మందమర్రి శ్రీధరచార్య వేదమంత్రాలు పఠించగా అర్చకుడు శ్రీభాష్యంకృష్ణమచార్య స్థాపిత దేవతలకు పూజలు, హోమాలు జరిపారు. ఈ కార్యక్రమంలో అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్‌సూర్యనారయణ హాజరై ధ్వజస్థంభానికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం దేవతలకు అర్చకులు విశేషపూజలు చేసి ఏకాంత సేవ చేశారు.

● దేవాలయాలు సంస్కృతి సంప్రదాయాలకు నిలయాలు

దేవాలయాలు సంస్కృతి సంప్రదాయాలకు నిలయాలని వాటిని పరిరక్షించుకుంటూ ముందుకు సాగాలని అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారయణ అన్నారు. నాటి పూర్వకాలంలో ఆలయాల్లో విగ్రహప్రతిష్ఠాపన పూజలు చేసే వారని హిందు సాంప్రదాయంలో దేవాలయాలను ప్రశాంతంగా ఉండే నిలయాలుగా భావిస్తారని అన్నారు. దేవాలయాలకు వెళ్లే భక్తులకు మానసిక ప్రశాంతతతో పాటు దేవతల నుంచి మనోనిగ్రహం ఆత్మవిశ్వాసం ఏర్పడుతుందని అన్నారు.పాత దేవాలయాలను పునరుద్ధరించి ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేయడం అవసరం ఎంతైనా ఉందన్నారు.గతంలో రాజులు దేవాలయాల అభివృద్ధికి తోడ్పాడు అందించే వారని ఇప్పుడు ప్రజలే ఆలయాలను అభివృద్ధి చేసుకుంటూ ధూపదీప నైవద్యాలు జరిగేవిధంగా ఏర్పాటు చేస్తున్నారన్నారు.దేవదాయ,ధర్మదాయ పరిధిలోని ఆలయాల ఆలనపాలన ప్రభుత్వం ఎప్పటికప్పుడు చూసుకుంటూ ఆలయాలను పరిరక్షించాలనిఅన్నారు. ఈకార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహణాధికారి శ్రీరాంరవీందర్‌గుప్త, ఆలయ పునఃనిర్మాణ కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

● నందిగుట్ట ఆలయంలో ప్రతిష్ఠాపన పూజలు

నిజామాబాద్‌కల్చరల్:పురాతనమైన నంది గుట్ట శివాలయంలో యంత్ర విగ్రహ ప్రతిష్ఠాపన పూజలు గురువారం శాస్త్రోక్తంగా నిర్వహించారు. వేదపండితులు వేదమంత్రోచ్ఛారణలతో స్థాపిత దేవతలకు పూజలు నిర్వహించి యంత్రాలకు తర్పణాలు వదిలి శాస్త్రోక్తంగా యంత్ర ప్రతిష్ఠాపన చేశారు. స్థాపిత దేవతలకు యజ్ఞ క్రతను నిర్వహించి దేవత లకు సంపాద ఆజ్యంతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పండితుల వేదమంత్రాలతో ప్రతిష్ఠాపన పూజలు చేసి పూర్ణాహుతి జరిపారు. ఈ కార్యక్రమంలో అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ హాజరై ఆలయాలను పరిరక్షించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

ఆసుపత్రిలోనే ప్రసవాలు జరుగేలా చూడాలి

సిరికొండ ఎప్రిల్ 3 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వ ఆసుపత్రిలోను గర్భిణీలు ప్రసవాలు జరుగేల చూడాలని డిప్యూటీ డీఎం అండ్ హెచ్‌వో తుకారం ఆరోగ్య, ఆశా కార్యకర్తలను కోరారు. సిరికొండ ప్రభుత్వ ఆసుపత్రిలో జరిగిన సమావేశానికి తుకారం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు ప్రభుత్వ ఆసుపత్రిలోనే ప్రసవాలు జరిగేల చూడాల్సిన బాధ్యత ఆరోగ్య, ఆశా కార్యకర్తలపై ఉందని గుర్తు చేశారు.ప్రభుత్వ దావఖానలో అన్ని రకాల సౌకర్యాలు ఉన్నాయనేది గర్భిణీ స్త్రీలకు వివరించాలని కోరారు. స్త్రీ గర్భిణీ అయిన వెంటనే మన దవాఖానలో అన్ని వైద్య పరీక్షలు చేయించాలని కోరారు, వారిలో ఐరన్ పోలిక్ ఆసిడ్ లోపాలు అధికంగా ఉంటున్నందున వారికి ఐరన్ మాత్రలు సప్లయ్ చేయాలని సూచించారు.ఇండ్ల వద్ద నీటిని నిలువ లేకుండా చూసుకోవాలని ప్రజలకు చెప్పాలన్నారు. దోమతెరలు ఉపయోగించాలని సూచించాలని ఆరోగ్య కార్యకర్తలను కోరారు. ఈ సమావేశంలో మండల వైద్యాధికారి డాక్టర్ అరవింద్, పర్యవేక్షణ సిబ్బంది నిర్మల,మండోదరి ఎంఎల్ హెచ్‌పిను, ఆరోగ్య కార్యకర్తలు రమేష్, స్వరూప , ఝాన్సి,జ్యోతి,రాజమణి ,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

సీపీని కలిసిన జనసేనా నాయకులు

నిజామాబాద్ అర్బన్, ఏప్రిల్ 3 (ఆంధ్రజ్యోతి):నిజామాబాద్ పోలీస్ కమిషనర్‌గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన సాయిచైతన్యను జనసేనా పార్టీ జిల్లా ఇంచార్జి గుండా సంతోష్ ఆధ్వర్యంలో గురువారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పూలమొక్కను అందజేశారు. జనసేనా పార్టీ యొక్క విధి విధానాలను తెలియజే శారు. ఆయనతో పాటు నాయకులు మహేష్, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

ప్రెసిడెన్సీ విద్యార్థులకు నాసా ప్రతిష్ఠాత్మక గౌరవం

నిజామాబాద్ అర్బన్, ఏప్రిల్ 3 (ఆంధ్రజ్యోతి):నాసా స్పేస్ సెటిల్‌మెంట్ కాంటెస్ట్ అనే గ్లోబల్ పోటీలో పాల్గొని ప్రతిష్ఠాత్మకమైన యంగర్ హానరబుల్ మెన్షన్ పురస్కారానికి నగరానికి చెందిన ప్రెసిడెన్సీ హైస్కూల్ విద్యార్థులు ఎంపిక య్యారు. పాఠశాలకు చెందిన విద్యార్థులు రిత్విక్ విరాట్, షిండే సాయిగణేష్, ఈశ్వర్‌రెడ్డి, ఉశం నోవా శిలేమాన్, మిథిలేష్ మహాజన్‌లు రూపొందించిన ఔరా ప్రాజెక్టుకు నాసా ప్రత్యేక గుర్తింపు లభించింది. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ నల్ల శమంతారెడ్డి, ప్రిన్సిపల్ పవన్‌కుమార్‌లు విద్యార్థులను అభినందించారు. ఔరా ప్రాజెక్టు ద్వారా విద్యార్థులు భవిష్యత్తులో అంతరిక్షంపై నివాస వ్యవస్థలపై గొప్ప పరిశోధనలు చేసే అవకాశం ఉందని ప్రాజెక్టును రూపొందించారు. ప్రెసిడెన్సీ స్కూల్ విద్యార్థులకు ప్రగతి సాధనలో సహకరిస్తూ అంతర్జాతీయ స్థాయి పోటీలలో పాల్గొనేందుకు నిరంతరం ప్రోత్సహించడం జరుగుతుందని చైర్మన్ శమంతారెడ్డి తెలిపారు.

మైనర్లకు వాహనాలు ఇస్తే జైలుకే : సీపీ

ఖిల్లా, ఏప్రిల్ 3 (ఆంధ్రజ్యోతి):మైనర్లకు వాహనాలు నడపడానికి ఇస్తే జైలుకే పంపడం జరుగుతుందని పోలీస్ కమీషనర్ సాయి చైతన్య అన్నారు.గురువారం ట్రాఫిక్ ఏసీపీ నారాయణ నేతృత్వంలో ట్రాఫిక్ ఇన్స్‌పెక్టర్ ప్రతాప్ ఆధ్వర్యంలో వాహనాల తనిఖీలు చేస్తుండగా ఐదుగురు మైనర్లు ద్విచక్ర వాహనాలు నడుపుతూ పట్టు బడినట్లు సీపీ తెలిపారు.వారితల్లిదండ్రులను పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించి జరిమానాలను విధించినట్లు తెలిపారు. ద్విచక్ర వాహనం నడిపేవారు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని లేనియెడల వారి లైసెన్సులు రద్దు చేయడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా మైనర్లు వాహనాలు నడిపితే సంబంధిత న్యాయస్థానంలో హాజరు పర్చిచట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు రూ.25వేల జరిమానా విధించడం జరుగుతుందని తెలిపారు.కుటుంబ సభ్యులు మైనర్లకుఎటువంటిపరిస్థితుల్లో వాహనాలుఇవ్వరాదని ఆయన సూచించారు.

పెన్షన్ సవరణ బిల్లును ఉపసంహరించుకోవాలి

నిజామాబాద్ అర్బన్, ఏప్రిల్ 3 (ఆంధ్రజ్యోతి):పెన్షన్ రూల్స్‌ను సవరిస్తూ కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో బిల్లును ప్రవేశపెట్టడం దుర్మార్గమని తక్షణమే దాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ గురువారం తెలంగాణ ఆల్ పెన్షనర్స్ ఆధ్వర్యంలో బీఎస్ఎన్ఎల్ కార్యాలయం ఎదుట పెద్ద ఎత్తున కేంద్ర ప్రభుత్వ పెన్షనర్లు, రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్లు ధర్నా నిర్వహించారు. పెన్షనర్లను రెండు తరగతులుగా విభజించే బిల్లును, పాత పెన్షనర్లకు పే రివిజన్ తర్వాత పెన్షన్ పెరుగుదల ఉండదని అనడం గతంలో సుప్రీం కోర్టు మరియు ప్రభుత్వం చేసిన చట్టాలకు విరుద్ధంగా ఉందని యూనియన్ నాయకులు ఈవీఎల్ నారాయణ అన్నారు. బీజేపీ ప్రభుత్వం పెన్షనర్ల పట్ల, సీనియర్ సిటీజన్‌ల పట్ల దుర్మార్గంగా వ్యవహరిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బీఎస్ఎన్ఎల్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు సాయన్న, పోస్టల్ యూనియన్ రిటైర్డ్ ఉద్యోగులు ప్రతాప్‌రెడ్డి, హు స్సేన్, మదన్‌మోహన్, హన్మాండ్లు, తదితరులు పాల్గొన్నారు.

ధర్మారం పాఠశాలలో పీఈటీల సమావేశం

డిచ్‌పల్లి, ఏప్రిల్ 3 (ఆంధ్రజ్యోతి): డిచ్‌పల్లి మండలంలోని ధర్మారం(బి) ఉన్నత పాఠశాలలో గురువారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంధ్య ఆధ్వర్యంలో ఫిజికల్ ఎడ్యుకేషన్ ఉపాధ్యా యుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పాఠశాలలో జరిగే కార్యక్రమాలను వారు వివరించారు. ఫిజికల్ ఎడ్యుకేషన్‌పై అన్ని పాఠశాలల్లో విద్యాబోధన అందించి విద్యార్థులకు సదుపాయాలు కల్పించాలని ఫిజికల్ ఎడ్యుకేషన్ డీఆర్‌పీలు విద్యాసాగర్ రెడ్డి, రవీందర్, అమర్ వీర్, శ్రీనివాస్, గగన్‌కుమార్, రంజిత్‌కుమార్, శ్రీపధ్‌లు పేర్కొ న్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను అడ్డుకుంటే ఊరుకునేది లేదు

● రూ. 25కోట్ల 32లక్షల 55వేలతో పలు అభివృద్ధి పనులు:ఎమ్మెల్యే భూపతిరెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

ఇందల్వాయి,ఏప్రిల్3 (ఆంధ్రజ్యోతి):కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహిస్తున్న అభివృద్ధి పనులను అడ్డుకున్న ప్రభుత్వ భూములను కబ్జా చేసిన అట్టి వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి అన్నారు. మండలంలోని పలు గ్రామాల్లో అభివృద్ధి పనులకు గురువారం శంకుస్థాప నలు నిర్వహించారు. ఇందల్వాయి మండలంలోని ఎల్లారెడ్డిపల్లి, అన్సాన్‌పల్లి, వెంగల్‌పాడ్, తిర్మన్‌పల్లి, గంగా రాం తండా పలు గ్రామాల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీలు, బీటీ రోడ్లు, కమ్యూనిటీ భవనాలు, చెక్‌డ్యామ్‌లు, ప్రహరిగోడ, అంగన్‌వాడి భవనాలకు రూ.25కోట్ల 32 లక్షల 55వేల లతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రేషన్ కార్డులు ఉన్నవారికి సన్న బియ్యం పంపిణీ, బీసీ కులగణన చేసి 42 శాతం రిజర్వేషన్లు కల్పించడం, ఇందిరమ్మ ఇళ్లు, ఉచిత కరెంటు, మహిళలకు ఉచిత బస్సు, నిరుద్యోగులకు రాజీవ్ యువ వికాసం, రైతు రుణమాఫీ లాంటి అనేక సంక్షేమ పథకాలను అమల్లోకి తెచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనన్నారు.

● 25కోట్ల 32లక్షల 55 వేలతో అభివృద్ధి పనులు...

మండలంలోనిఎల్లారెడ్డిపల్లి, అన్సాన్‌పల్లి, వెంగల్‌పాడ్, తిర్మన్‌పల్లి, గంగారాం తండా, పలు గ్రామాల్లో అభివృద్ధి పనులకు రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి గురువారం శంకుస్థాపనలు నిర్వహించారు.

● 168 ఇందిరమ్మ ఇళ్ల మంజూరు...

మండలంలోని అన్సాన్‌పల్లి గ్రామంలో 168 మందికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయ్యాయని ఇళ్ల స్థలం ఉన్న ప్రతి ఒక్కరు ఇందిరమ్మ ఇళ్లకు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. అన్సాన్‌పల్లిలో ఇళ్లు నిర్మిస్తున్న ఇళ్లను పరిశీలించారు. పలు గ్రామాల ప్రజలు ఎమ్మెల్యే భూపతిరెడ్డికి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ అధ్యక్షుడు ముప్పగంగారెడ్డి, శేఖర్‌గౌడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నవీన్‌గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సంతోష్‌రెడ్డి,వెంకట్‌రెడ్డి, డీసీసీ డెలిగేట్ తలారి సుధాకర్, కర్సమోహన్,ఎల్‌బిసి గంగాధర్,సంతోష్‌రెడ్డి,ఇమ్మడిగోపి,కాంగ్రెస్‌నేతలు,కార్యకర్తలు పాల్గొన్నారు.

దొడ్డికొమురయ్య స్ఫూర్తితో ముందుకెళ్లాలి



కొమురయ్య చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న దృశ్యం

నిజామాబాద్‌అర్బన్, ఏప్రిల్ 3(ఆంధ్రజ్యోతి): దొడ్డి కొమురయ్య పోరాట స్ఫూర్తి అందరికి అనుసరణీయమని అదనపు కలెక్టర్ అంకిత్ అన్నారు. గురువారం జిల్లా కలెక్టరేట్‌లో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో దొడ్డికొము రయ్య జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించారు. ఈ సందర్భం గా అదనపు కలెక్టర్ అంకిత్, వివిధ సంఘాల ప్రతినిధులు దొడ్డికొము రయ్య చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. దొడ్డికొముర య్య జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించడం ఆనందంగా ఉందని అన్నారు. దొడ్డికొమురయ్య పోరాట తెగువ అందరికి స్ఫూర్తిదాయ కమని ఆయన ఆశయాలకు అనుగుణంగా సామాన్యులకు ఫలాలు అందే లా కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ అధికారులు నర్సయ్య, గంగాధర్, కుర్మ సంఘం పట్టణ అధ్యక్షుడు లక్ష్మణ్, దేవన్న, నర్సయ్య, గంగాధర్, మాయావర్ రాజేశ్వర్, పాల్గొన్నారు.

కోటగిరి: పోతంగల్ మండలంలోని కొడిచర్ల గ్రామంలో గురువారం దొడ్డి కొమురయ్య 98వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కురుమ సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడిన మహాయోధుడు కొమురయ్య అని కురుమ సంఘం నాయకులు పేర్కొన్నారు. దొడ్డి కొమురయ్య పోరాట స్ఫూర్తి భావితరాలకు ఎంతో ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం నాయకులు వెంకటేష్, గంగారాం, మల్లేష్, నాగేష్, బీర్ల సాయిలు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా అభివృద్ధి చెందాలంటే మంత్రి పదవిని ఇవ్వాలి



డిచ్‌పల్లిలో మాట్లాడుతున్న రాష్ట్ర పీసీసీ ప్రధాన కార్యదర్శి నగేష్‌రెడ్డి

డిచ్‌పల్లి, ఏప్రిల్ 3 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో అభివృద్ధి పనులు మరింత వేగవంతం కావాలంటే మాజీ మంత్రి, సీనియర్ శాసనసభ్యుడు సుదర్శన్‌రెడ్డికి మంత్రివర్గ విస్తరణలో కేబినెట్ మంత్రి పదవి ఇవ్వాలని టిపిసిసి ప్రధాన కార్యదర్శి కాటిపల్లి నగేష్‌రెడ్డి కోరారు. జిల్లా అభివృద్ధి చేయడానికి మంత్రి పదవిని ఇవ్వాలని రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జి మీనాక్షినటరాజన్, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, టిపిసిసి అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్ లకు వివరించారు. గురువారం డిచ్‌పల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు గెలుపొందినప్పటికీ మంత్రి పదవి ఇస్తే ఉమ్మడి జిల్లాలు మరింత అభివృద్ధి సాధిస్తాయని ఏప్రిల్ 4న మంత్రివర్గ విస్తరణ చేస్తారని ఆశించామని తీరా మంత్రివర్గ విస్తరణ వాయిదా వేయడంతో నాయకులు, కార్యకర్తల్లో ఆవేదన చెందుతున్నారని అన్నారు. ఆదిలాబాద్, నిజామాబాద్ జిల్లాలకు కేబినెట్‌లో మంత్రి పదవి లేకపోవడంతో పాటు నాయకులు, కార్యకర్తలు అయోమయానికి గురవుతున్నారని టిపిసిసి ప్రధాన కార్యదర్శి నగేష్‌రెడ్డి పేర్కొన్నారు. విలేకరుల సమావేశంలో మాజీ ఎంపీపీలు కంచెట్టి గంగాధర్, చిన్నోళ్ల నర్సయ్య, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధులు న్యాక రాజేశ్వర్, పులి వెంకటేశ్వరరావు, రాజు, సాయిలు, గంగారెడ్డి, మధుసూదన్, తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా గుండారం రామలయ ఉత్సవాలు

నిజామాబాద్‌కల్చరల్, ఏప్రిల్ 3(ఆంధ్రజ్యోతి):రూరల్ మండల పరిధిలోని గుండారం రామలయంలో శ్రీరామనవమి వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా సాగుతున్నాయి. ఉత్సవాల్లో రెండవ రోజు అయిన గురువారం పుణ్యావాచ పూజలు నిర్వహించి ధ్వజపథాకాన్ని ఆరోహణ చేశారు. వేద పండితులు కందాలై నరేంద్రమూర్తి, చక్రవర్తుల శ్రీవత్సకోదండపాణి గరుడస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి ధ్వజారోహణ చేశారు. ఈ కార్యక్రమంలో నాగభూషణం, విఠల్‌శర్మ, రాజు, గ్రామపెద్దలు, ఆలయ కమిటీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ఇంగ్లీష్ భాషపై మరింత పట్టు సాధించాలి

● టీయూ వీసీ ప్రొఫెసర్ యాదగిరిరావు


డిచ్‌పల్లి, ఏప్రిల్ 3 (ఆంధ్రజ్యోతి):విద్యార్థులు ఇంగ్లీష్ భాషపై మరింత పట్టు సాధిస్తే ప్రపంచంలో ఎక్కడైనా సంతోషాలతో జీవితం సాగించ గలుగుతారని ఇంగ్లీష్ భాష నేర్చుకోవడం వల్ల అంతర్జాతీయ పోటీలను ఎదుర్కోవడం సులభతరం అని తెలంగాణ యూనివర్సిటీ వైస్‌చాన్సిలర్ ప్రొఫెసర్ యాదగిరిరావు అన్నారు. గురువారం తెలంగాణ విశ్వవిద్యాలయంలో ఇంగ్లీష్ భాషపై జరిగిన శిక్షణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఇంగ్లీష్ భాషపై అనేక ప్రయోజనాలు ఉన్నాయని అదే విధంగా ఆధునిక కాలంలో ఇంగ్లీష్‌పై మరింత పట్టు సాధించాలన్నారు. ప్రపంచం రోజురోజుకు గ్లోబల్ వేదికగా మారుతుండటంతో ఇంగ్లీష్ భాషపై మరింత పరిజ్ఞానాన్ని పెంచు కోవాలన్నారు. రిజిస్ట్రార్ యాదగిరి మాట్లాడుతూ గ్రామీణ విద్యార్థులందరికి సమగ్రమైన విషయ పరిజ్ఞానం ఉంటుందన్నారు. ఇంగ్లీష్ భాషపై పట్టు సాధించడం వల్ల అంతర్జాతీయ పోటీలను ఎదుర్కోవడం సులభతరం అన్నారు. ప్రిన్సిపల్ మామిడాల ప్రవీణ్ మాట్లాడుతూ గ్రామీణ విద్యార్థుల సౌకర్యార్థం తెలంగాణ విశ్వవిద్యాలయంలో సెంటర్ ఫర్ ఇంగ్లీష్ లాంగ్వేజ్ శిక్షణ కార్యక్రమం ఫలప్రదం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇంగ్లీష్ విభాగాధిపతి కేవీ రమణాచారి విద్యార్థులను సమన్వయ పరిచారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

చికెన్ ధరలు




రకం	: లైవ్	విత్‌స్కిన్	స్కిన్‌లెస్
సుగుణ (కిలో)	: రూ.150	రూ.270	రూ. 300
వెన్‌కాబ్(కిలో)	: రూ.160	రూ.280	రూ. 310

బంగారం ధరలు



బిస్కెట్ (10 గ్రా.)	ఆర్నమెంట్(10 గ్రా.)	వెండి(10 గ్రా.)
రూ.94,200	రూ.86,700	రూ.1035

సినిమా గైడ్ నిజామాబాద్

పీవీఆర్ మల్టీప్లెక్స్.. వేణుమాల్

స్క్రీన్-1 : డర్ (హిందీ) (10.40, 4.35)
: ఏ మైన్ క్రాఫ్ట్ (3డీ ఇంగ్లీష్) (2.15, 8.10, 10.30)
స్క్రీన్-2 : ఏ మైన్ క్రాఫ్ట్ (3డీ ఇంగ్లీష్) (10.55)
: రాబిన్‌హుడ్ (1.15)
: మ్యాడ్ స్క్వేర్ (4.25, 10.10)
: సికిందర్ (హిందీ) (7.10)
స్క్రీన్-3 : సికిందర్ (హిందీ) (10.30, 1.30, 4.30, 10.35)
: ఎల్‌2ఎంపురాన్ (7.30)
స్క్రీన్-4 : వృషభ (11.00)
: సారీ (2.00)
: 28సి (4.50)
: రాబిన్‌హుడ్ (7.15)
: ఆధిత్య 369 (10.25)

ఉషాప్రసాద్ మల్టీప్లెక్స్..

స్క్రీన్-1 : ఆధిత్య 369 (11.00, 4.20)
: మ్యాడ్ స్క్వేర్ (1.30, 7.30, 10.30)
స్క్రీన్-2 : రాబిన్‌హుడ్ (10.30, 7.30)
: సారీ (4.30)
: ఎల్‌2ఎంపురాన్ (10.30)
స్క్రీన్-3 : సికిందర్ (హిందీ) (11.00, 1.40, 4.30, 7.30, 10.20)

లలితామహాల్ : కోర్టు (11.15, 2.15, 6.15, 9.15)
దేవి : రాబిన్‌హుడ్ (11.15, 2.15, 6.15, 9.15)
నటరాజ్ : సికిందర్ (హిందీ) (11.15, 2.15, 6.15, 9.15)
విజయ్ : మ్యాడ్ స్క్వేర్ (11.15, 2.15, 6.15, 9.15)

- నిజామాబాద్ అర్బన్